# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 101, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం -30 - జూన్ - 2025


## బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..
# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..




పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలోని రైతు కూలీలకు భారీ శుభవార్త.. ఎకౌంట్ లో రూ. 6,000 జమ..!




రైతుల సంక్షేమమే ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ
"ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద
భూమి లేని వ్యవసాయ కూలీలకు సాయం

హైదరాబాద్: రైతుల సంక్షేమమే ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒక్కో పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇటీవలే రైతు భరోసా పథకం నిధుల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం రికార్డు వ్యవధిలో విజయవంతంగా పూర్తిచేసింది. మొత్తం 69.39 లక్షల మంది రైతులకు గాను రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో

## ఏపీలో మూడురోజులు వర్షాలు..
## మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే వచ్చాయి. ఇక ఈసారి విస్తారంగా వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ అధికారులు పదే పదే చెప్పటంతో రైతులు కూడా ముందస్తుగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. అయితే ఊహించని విధంగా మేలో వర్షాలు కురవగా జూన్ మాసంలో పెద్దగా వర్షాలు కురవలేదు. అడపాదడపా పడిన చినుకులు తప్ప గడచిన 25 రోజుల్లో పెద్దగా వర్షాలు పడకపోవడంతో రైతులు

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

- ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు
- రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త
- 2029 ఎన్నికలే నా టార్గెట్.
- ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం




అమరావతి: వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తానని తేల్చిచెప్పారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

"రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకున్నాం. వైకాపా పాలనతో రాష్ట్రం ధ్వంసమైంది. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాం. వారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్లలో మనం ఏం చేయాలనేదానిపై ఇప్పటికే చర్చించాం. ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల ఆకాంక్షలను మనంనెరవేర్చాలి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేశాం. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. 2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే

# మనం ఆ తప్పు చేయకూడదు




- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా పనిచేయాలని శ్రేణులకు పిలుపు
- వైసీపీలా అహంకారానికి పోవద్దని కార్యకర్తలకు గట్టి హెచ్చరిక
- కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొత్త కార్యక్రమం

అమరావతి: అధికారం చేతికి వచ్చిందన్న అలసత్వం ప్రదర్శించవద్దని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తమ పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ పతనాన్ని ఉదాహరణగా చూపుతూ, అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన గట్టిగా హెచ్చరించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "151 సీట్లు గెలిచిన పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందంటే




## ఇక మీకు రఫా రఫానే...
## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!

తాడిపత్రిలో మరోసారి భగ్గుమన్న రాజకీయ వైరం

తాను మూడు రోజులు ఊళ్లో ఉండటం లేదని జేసీ ప్రకటన

అమరావతి: అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని,

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...
## ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ


- ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్
- ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ
- "అమాత్యా మేలుకో, పప్పూ నిద్ర వదులు" అంటూ ఘాటు వ్యాఖ్యలు



వివరాలు 2లో..

అమరావతి: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి

## భారత్‌పై పాక్ దుష్ప్రచారం..
## 'ఆర్మీ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి మీ పనే'..




ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి 13మంది సైనికులు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటనను పాకిస్తాన్ భారత్ పైకి నెట్టేసింది. తమ దేశ సైనికుల మరణానికి భారత్ కారణమని ప్రచారం చేస్తోంది. అయితే, పాక్ ప్రచారాన్ని భారత్ ఖండించింది. పాక్ చేస్తున్న ప్రచారం ఆమోదయోగ్యం కాదంటూ ఆదివారం విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా

## తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..




న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు.




## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం

- కేసీఆర్, కేటీఆర్‌ల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదన్న టీపీసీసీ చీఫ్
- మహా న్యూస్ పై బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండన
- సినీ ప్రముఖులు, జడ్జిల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చింది? అంటూ ప్రశ్న




## చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు

కేటీఆర్ ఉద్యమం నుంచి వచ్చారు, చంద్రబాబులా దొడ్డిదారిలో రాలేదన్న ప్రవీణ్ కుమార్

కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

## దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఓటింగ్..
# చరిత్ర సృష్టించిన బీహార్!

- మూడు జిల్లాల్లోని మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా అమలు
- వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల సౌలభ్యం కోసం ఈ-ఓటింగ్ విధానం
- మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఓటు వేసే అవకాశం




ఢిల్లీ: భారత ఎన్నికల చరిత్రలో సరికొత్త అధ్యాయానికి బీహార్ శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఫోన్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ఈ నూతన ఈ-ఓటింగ్ ప్రక్రియను అమలు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ప్రకటించారు.

## 2026 మార్చి 30 లోపు
# దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

## నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

- నిజామాబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా
- స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు
- తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసింది
- నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి




నిజామాబాద్: నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం. నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు..

## బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ.. బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## భారత్‌పై పాక్ దుష్ప్రచారం.. 'ఆర్మీ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి మీ పనే'..

మొదటి పేజి తరువాయి

పాక్ చేస్తున్న ప్రచారం ఆమోదయోగ్యం కాదంటూ ఆదివారం విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా హెచ్చరికలు జారీ చేశారు. జూన్ 28న పాక్ ఉత్తర వజీరిస్తాన్ జిల్లా ఖైబర్ పఖ్తునా?్వలో ఆర్మీ సైనికులు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ని ఓ అగంతకుడు పేలుడు పదార్థాలు నిండిన వాహనంతో ఢీ కొట్టారు. ఈ ఘటనలో 13మంది ఆర్మీ సైనికులు మరణించగా..10 మంది గాయాలయ్యాయి. 13 మంది సాధారణ పౌరులు గాయపడినట్లు ప్రముఖ పాక్ మీడియా సంస్థ డాన్ తెలిపింది. ఈ దాడి వెనక భారత్ ఉందంటూ పాకిస్తాన్ అధికారంగా చేసిన ప్రకటనను ఖండించింది. వజీరిస్తాన్‌లో పాక్ ఆర్మీ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో భారత్ ప్రమేయం ఉందని పాక్ అధికారికంగా ప్రకటన చేసింది. ఆ ప్రకటనను మేం ఖండిస్తున్నాం. ఆమోదయోగ్యం కాదని..విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

పాక్ మీడియా ఏమంటోంది

దక్షిణ వజీరిస్తాన్‌లో నిఘా ఆధారిత ఆపరేషన్ లో ఇద్దరు సైనికులు మరణించి, 11 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిన కొద్ది రోజులకే ఈ దాడి జరిగిందని డాన్ పేర్కొంది. పలు నివేదికల ప్రకారం, 2021లో కాబూల్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో హింస గణనీయంగా పెరిగింది. తమ దేశంలో తమ గడ్డను ఉపయోగించుకొని దాడులకు తెగబడుతోందని తాలిబాన్ల ప్రభుత్వంపై పాక్ ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఆ ఆరోపణల్ని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధులు ఖండించారు. కాగా,ఖైబర్ పఖ్తునా?్వ, బలూచిస్తాన్ రెండింటిలోనూ ప్రభుత్వంతో పోరాడుతున్న సాయుధ గ్రూపులు ఈ సంవత్సరం ప్రారంభం నుండి జరిపిన దాడుల్లో దాదాపు 290 మంది మరణించారు. వారిలో ఎక్కువ మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

## తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..


మొదటి పేజి తరువాయి

ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం

హైదరాబాద్: తెలంగాణను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఒక మీడియా ఛానల్‌పై బీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. వివిధ వర్గాల ఫోన్లను ట్యాప్ చేయడంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజకీయ నేతలే లక్ష్యమైతే, వారి కుటుంబ సభ్యులైన మహిళల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సినీ తారలు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్యల వల్ల ఎంతో మంది కుటుంబాల్లో లేనిపోని చిచ్చు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీ ప్రముఖుల వ్యక్తిగత సంభాషణలను దొంగచాటుగా వినాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ఏదైనా విషయంపై అభ్యంతరాలు ఉంటే, ప్రజాస్వామ్యంలో చట్టపరంగా పోరాడాలని, అంతేగానీ మీడియా సంస్థలపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకత్వం ఇటువంటి దాడులను ప్రోత్సహించవద్దని, చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజానిజాలు విచారణలో తేలతాయని, బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన అన్నారు.

## చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా పలువురు నేతలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ విషయంలో ఒకలా, ఇతరుల విషయంలో మరోలా వ్యవహరిస్తూ తమ రెండు నాల్కల ధోరణిని బయటపెట్టుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి జరిగిందని ఆరోపణలు రాగానే ఖండనలు గుప్పిస్తున్న నేతలు, గతంలో జరిగిన ఘటనలను ఎందుకు విస్మరించారని ఆయన నిలదీశారు. "బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చంద్రబాబులా దొడ్డిదారిలో రాజకీయాల్లోకి రాలేదు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడి, ఇప్పటికీ ఉద్యమ సంబంధిత కేసులు ఎదుర్కొంటున్న నాయకుడు ఆయన" అని అన్నారు. అలాంటి కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మహా న్యూస్ అభ్యంతరకర థంబ్‌నెయిల్స్ పెట్టినప్పుడు చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, నేతల తీరును ప్రవీణ్ కుమార్ తప్పుబట్టారు. "గతంలో టీడీపీ కార్యకర్తలు డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థపై దాడి చేసినప్పుడు చంద్రబాబు ఎందుకు స్పందించలేదు? ఇప్పుడు మహా న్యూస్‌పై దాడి జరిగిందని తెలియగానే పవన్ కల్యాణ్, చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీపీఐ నేతలు ఖండిస్తున్నామని అరవడం విడ్డూరంగా ఉంది. చంద్రబాబుకో న్యాయం, కేటీఆర్‌కో న్యాయమా?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీలో తన భార్యను వైసీపీ నేత కొడాలి నాని దుర్భాషలాడారని ఆరోపిస్తూ చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రెస్ మీట్ పెట్టి ఏడ్చిన విషయాన్ని ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. "తన కుటుంబం విషయంలో అంతలా స్పందించిన చంద్రబాబు, కేటీఆర్ వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని నిలదీశారు.

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

మొదటి పేజి తరువాయి

2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు

బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయం. కేంద్రం మనకు బాగా సాయం చేస్తోంది. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. ఇంకా చాలా పరిష్కరించాలి.. అదే మన లక్ష్యం. సేవ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. ప్రతి రైతుకూ రూ.20వేల సాయం చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేశాం. రాజధాని ప్రాంతంలో పనులను పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ఇచ్చింది. రాబోయే ఏడాదిన్నరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగైదు నెలల్లో అది లాభాల బాట పడుతుంది. క్రిష్ సిటీలో పనులు ప్రారంభయ్యాయి. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి 703 సేవలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల అవినీతి



తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించే అవకాశం ఉంటుంది. పాలసీలు ఎంత మంచివైనా అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండాలి. రాష్ట్రానికి అనేక పెద్ద కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శ్రీకారం చుట్టాం.

రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త

భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మనపై ఉంది. ప్రజాసేవ చేసే కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం. నిత్యం ప్రజల మధ్య ఉంటేనే సాయం చేయగలం.. లేకుంటే ఏమీ చేయలేం. చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందాం. మన ప్రవర్తన, అలవాట్లలో తప్పులుంటే మార్చుకుందాం. కొందరు ఎమ్మెల్యేలను పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా. మొహమాటం లేదు.. వారి తప్పులు స్పష్టంగా చెబుతున్నా. రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వివేకాను దారుణంగా చంపేసి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమయ్యారు. నిందితులను అప్పుడే అరెస్ట్ చేసుంటే ఫలితాలు మరోలా ఉండేవి. కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశాం. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా రాజకీయాలు చేస్తున్నారు. గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ సత్తెనపల్లి పర్యటనలో కారు కింద వ్యక్తి పడినా కనీసం పట్టించుకోలేదు. తప్పులు చేస్తే ఆధారాలు చూపిస్తాం.. కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భద్రత కల్పించడమే మన ప్రథమ కర్తవ్యం.

2029 ఎన్నికలే నా టార్గెట్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ చనిపోతే మనమే కారణమన్నారు. నిజం గడప దాటేసరికి అబద్ధం ఊరంతా చుట్టి వస్తుందని గ్రహించాలి. ప్రజలకు వాస్తవాలు చెప్పడంతో నేతలంతా ముందుండాలి. సోషల్ మీడియా యుగంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అక్కడ దారుణంగా వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. 2029 ఎన్నికలే నా టార్గెట్. పనితీరు బాగా లేకుంటే మొహమాటం లేకుండా గుడ్‌బై చెప్పేస్తా. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పనిచేస్తున్నాం. ఏళ్లు.. నెలలు.. రోజులు.. గంటలు కూడా లెక్కిస్తున్నా. తానా, ఆటా అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దు. అలా వెళ్తే టాటా చెప్పేస్తా. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? పరిశీలిస్తున్నా. మొదటి ఏడాది పాలన పూర్తయింది.. రెండో ఏడాది ప్రారంభైంది. నెల రోజులపాటు ప్రతి గడపకూ నేతలు వెళ్లాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఓటింగ్.. చరిత్ర సృష్టించిన బీహార్!

మొదటి పేజి తరువాయి

నూతన ఈ-ఓటింగ్ ప్రక్రియను అమలు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ప్రకటించారు. ఈ వినూత్న ప్రయోగంతో బీహార్ దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది.

ఎందుకీ కొత్త విధానం?

శారీరక అనారోగ్యం, వృద్ధాప్యం లేదా ఇతర ప్రాంతాల్లో ఉండటం వంటి కారణాలతో పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్ల సౌలభ్యం కోసమే ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చినట్టు దీపక్ ప్రసాద్ వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, వలస ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటి నుంచే ఓటు వేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. నిన్న పాట్నా, రోహ్‌తాస్, తూర్పు చంపారన్ జిల్లాల్లోని ఆరు మున్సిపల్ కౌన్సిళ్లకు జరిగిన పోలింగ్‌లో ఈ-ఓటింగ్ విధానాన్ని అమలు చేశారు.

ఓటు వేసే ప్రక్రియ ఎలా ఉంటుంది?

ఈ-ఓటింగ్ కోసం ఓటర్లు తమ మొబైల్ ఫోన్‌లో 'ఈ-ఎస్ఈసీబీహెచ్ఆర్' అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత తమ ఓటరు జాబితాతో అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. ప్రస్తుతం ఈ యాప్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మాత్రమే అందుబాటులో ఉంది. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్), బీహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్తంగా ఈ యాప్‌ను అభివృద్ధి చేశాయి. మొబైల్ ఫోన్ లేని వారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ఒక మొబైల్ నంబర్ నుంచి ఇద్దరు రిజిస్టర్డ్ ఓటర్లు మాత్రమే లాగిన్ అయ్యేందుకు అనుమతిస్తారు. ప్రతి ఓటు చెల్లుబాటును వ్యక్తిగత ఐడీలతో పోల్చి చూసి నిర్ధారిస్తారు. ఈ కొత్త విధానంపై జూన్ 10 నుంచి 22 వరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 10,000 మంది ఈ-ఓటింగ్ కోసం నమోదు చేసుకున్నారని, యాప్, వెబ్‌సైట్ ద్వారా సుమారు 50,000 మంది ఓటు వేసినట్టు అధికారులు అంచనా వేశారు.

భద్రతకు పటిష్ఠమైన ఏర్పాట్లు

ఈ-ఓటింగ్ విధానంలో భద్రతపై తలెత్తే సందేహాలకు దీపక్ ప్రసాద్ సమాధానమిచ్చారు. అత్యంత పటిష్ఠమైన డిజిటల్ భద్రతను ఏర్పాటు చేశామని ఆయన హామీ ఇచ్చారు. "బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, ఫేస్ మ్యాచింగ్, స్కానింగ్ వంటి అత్యాధునిక ఫీచర్లతో ఈ వ్యవస్థను రూపొందించాం. దీనివల్ల ట్యాంపరింగ్‌కు ఎలాంటి ఆస్కారం ఉండదు" అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఉపయోగించే వీవీప్యాట్ తరహాలోనే ఒక ఆడిట్ ట్రయల్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశామని, ఇది ప్రక్రియ విశ్వసనీయతను మరింత పెంచుతుందని తెలిపారు. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, ఆ ఎన్నికల్లో కూడా ఈ మొబైల్ ఓటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తారా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

మొదటి పేజి తరువాయి

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన "అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు.

తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం..

తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు" అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

## ఇక మీకు రఫా రఫానే... పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!

మొదటి పేజి తరువాయి



తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, లేదంటే కూల్చివేస్తారేమోనని జేసీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఇక మీకు రఫా రఫా తప్పదని హెచ్చరించారు. తాజాగా తన అనుచరులతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఊరికి వెళుతున్నా. ఓ మూడు రోజుల్లో నీ ఇంటిని ప్రొక్లైనర్ పెట్టి కూల్చేస్తారేమో.. కాపాడుకో పెద్దారెడ్డి. నీకోసమే కాచుకుని ఉన్నారు" అంటూ బహిరంగంగా హెచ్చరించారు. తన కార్యకర్తలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇన్నాళ్లూ తానే వారిని అదుపు చేస్తూ వచ్చానని తెలిపారు. "మా వాళ్లు చాలా కోపంగా ఉన్నారు. రఫ్ఫాడించడానికి సిద్ధంగా ఉన్నారు. నేను గట్టిగా పట్టుకుని కూర్చున్నాను కాబట్టే ఆగుతున్నారు. నేను లేనప్పుడు ఏం జరుగుతుందో చూసుకో" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తాము, తమ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మహిళలు కూడా జైలుకు వెళ్లారని జేసీ గుర్తుచేశారు. ఆ కక్షతోనే తన అనుచరులు రగిలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, తన శత్రుత్వం కేవలం కేతిరెడ్డి పెద్దారెడ్డితోనే తప్ప, వైసీపీ కార్యకర్తలతో కాదని ఆయన స్పష్టం చేశారు. "మాకు శత్రువు పెద్దారెడ్డి మాత్రమే, వైసీపీ కార్యకర్తలు కాదు. ఇప్పటివరకు మేం ఏ కార్యకర్తను ఏమీ అనలేదు. అందరిపైనా చట్ట ప్రకారమే ముందుకెళుతున్నాం," అని జేసీ వివరించారు. పెద్దారెడ్డి ఇంటి నిర్మాణంలో కూడా చట్టపరమైన లోపాలు ఉన్నాయని, అయినా తాము చట్టబద్ధంగానే వెళుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన పోరాటం వ్యక్తిగతమని, తాను, తన పిల్లలు ఈ శత్రుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రజలకు తాను ఏంటో తెలుసని, అందుకే తనను గెలిపించారని అన్నారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలతో తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## తెలంగాణలోని రైతు కూలీలకు భారీ శుభవార్త.. ఎకౌంట్ లో రూ. 6,000 జమ..!

మొదటి పేజి తరువాయి

మొత్తం 69.39 లక్షల మంది రైతులకు గాను రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది రేవంత్ సర్కార్. ఇటీవల 15 ఎకరాలకు పైబడిన రైతులకు కూడా నిధులు విడుదల చేయడంతో రైతు భరోసా నగదు పంపిణీ పూర్తయింది. ఇక తాజాగా తెలంగాణ ప్రభుత్వం "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు సాయం చేసే ప్రక్రియ మొదలు పెట్టింది. అలాగే కౌలు రైతులకు ఆర్థిక సాయాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు జూన్ 29న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. శాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించనున్నారు. రాష్ట్రంలోని భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ. 12,000 ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో పొందుపరిచిన విషయం తెలిసిందే. ఈ మేరకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద రైతు కూలీలకు జులై తొలి వారంలో నిధులను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12,000 రెండు విడతల్లో ఇస్తామని ఇదివరకే ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున అకౌంట్లలో జమచేసేందుకు కసరత్తు ప్రారంభించింది. "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి అర్హత పొందాలంటే కొన్ని పరిమితులు విధించింది రాష్ట్ర ప్రభుత్వం. లబ్ధిదారుడు తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత నివాసి అయి ఉండాలి. భూమి లేని వ్యవసాయ కూలీ అయి ఉండాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు పని చేసినట్లు రికార్డు ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్ కార్డుతో లింక్ చేసి ఉండాలి. ఈ అర్హతలు ఉన్నవారు మాత్రమే ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందగలరని అధికారులు స్పష్టం చేశారు.

## ఏపీలో మూడురోజులు వర్షాలు.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు..

మొదటి పేజి తరువాయి


గడచిన 25 రోజుల్లో పెద్దగా వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి వాతావరణ శాఖ వర్షాలకు సంబంధించి శుభవార్త చెబుతుంది. రానున్న మూడు రోజులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఒకపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తాయని ఇప్పటికే చెప్పిన వాతావరణ శాఖ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో అల్పపీడనం ఏర్పడినట్లు, దీని కారణంగా కూడా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడు రోజులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు పడే నేపథ్యంలో సముద్రం అలజడిగా మారే ప్రమాదం ఉంటుందని, మత్స్యకారులు ఈరోజు వేటకు వెళ్లకూడదని విశాఖ హెచ్చరికల కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిస్తోంది. ఉత్తరబంగాళాఖాతం,ఆనుకునిఉన్న బంగ్లాదేశ్,పశ్చిమబెంగాల్ తీరప్రాంతాల్లో నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్న కారణంగా, దీని ప్రభావంతో శ్రీకాకుళం,విజయనగరం,మన్యం, అల్లూరి,విశాఖ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తారువర్షాలు,మిగతాజిల్లాల్లో చెదరమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది అని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మొత్తంగా మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పిన నేపథ్యంలో ఏపీలో ప్రజలు వర్షాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా రైతులు వర్షాల కోసం నిరీక్షిస్తున్నారు.

## మనం ఆ తప్పు చేయకూడదు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "151 సీట్లు గెలిచిన పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందంటే దానికి వారి అహంకారమే ప్రధాన కారణం. మనం ఆ తప్పు చేయకూడదు. అధికారంలో ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్నట్లే ప్రజలతో మమేకమవ్వాలి. వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో చారిత్రక విజయం వెనుక కార్యకర్తల అలుపెరగని శ్రమ ఉందని, కష్టపడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని నేతలకు సూచించారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని ఆదేశించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఇదే విధంగా ప్రతి హామీని పద్ధతి ప్రకారం నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కూడా లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జులై 5వ తేదీ నాటికి పార్టీ కమిటీల నియామకాలన్నీ పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేయడంతో పాటు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని నొక్కిచెప్పారు. పార్టీని నాలుగు దశాబ్దాలుగా ముందుకు నడిపిన సీనియర్ల అనుభవాన్ని, యువత ఉత్సాహాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. "ప్రపంచమంతా తిరిగినా మనం తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయం లాంటి పార్టీ కార్యాలయానికే. గత పాలనలో అలాంటి కార్యాలయంపై దాడి జరిగినా పట్టించుకోని దుస్థితి చూశాం" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును సీరియస్‌గా తీసుకుని విజయవంతం చేయాలని, ఎక్కడ కూర్చోవాలో నిర్ణయించేది ప్రజలేనని ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

## పట్టణంలో వృధాగా పోతున్న మంచినీళ్లు మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల సమ్మె ఎఫెక్ట్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్) : మున్సిపాలి ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ఎఫెక్ట్ పట్టణములో మంచి నీరు కొళాయిల గుండా వృథాగా పోతున్నవైనం రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్న విషయం తెలిసిందే అయితే వేసవి కాలంలో మంచినీటి కటకట పట్టణంలో ఏర్పడింది ప్రస్తుతం జూన్ మాసంలో కూడా ఏ ఐదు రోజులకో ఆరు రోజులకు ఒకసారి మంచినీటిని మునిసిపల్ అధికారులు ఇస్తున్నారు కాగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె కారణంగా పనులలో జాప్యం తప్పలేదు దీంతో నీరు వదిలినప్పటికీ నీటిని నీటి నిలుపుదల దిక్కు లేక నీరు వృథాగా పోతున్నది గంటల తరబడి నీరు వృధా కావడంతో మున్సిపల్ ఉన్నతాధికారులు ఈ విషయంలో ఏం సమాధానం చెబుతారో అని ప్రజలనుకుంటున్నారు ఈ సమ్మె కారణంగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో పనులు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయి వీధి సమ్మెకు ఎప్పుడు పరిష్కారం దొరుకుతుందో అని అంత ఎదురు చూసే సమయం వస్తోంది.

## చాలీచాలని జీతం మేము ఎలా బ్రతకాలి : జేఏసీ జిల్లా అధ్యక్షుడు సూరి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్) : చాలీ చాలని జీతాలు మేము ఎలా బతకాలి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు జిల్లా జేఏసీ అధ్యక్షుడు సూరి ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 50 రోజుల నుంచి గుంతకల్ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే అయితే ప్రభుత్వం ఇంతవరకు దిగి రాలేదని ముఖ్యమైన తమ డిమాండ్లను ఆయన వెల్లడించారు ముఖ్యంగా ప్రభుత్వం 15 వేల వేతనం మంజూరు చేస్తున్నది అయితే అందులో మా చేతికి వచ్చేది కేవలం 13000 మాత్రమే దీనితో మా కుటుంబాలని ఎలా పోషించుకోవాలి ఇంటి అద్దె సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే మా డిమాండ్లను పరిష్కరించాలన్నారు ముఖ్యంగా సమాన వేతనానికి సమానమేతంగా 26,000 మంజూరు చేయాలన్నారు పదవి విరన్ తర్వాత వచ్చే సదుపాయాలు అన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఆర్ మస్తాన్ కార్యదర్శి బి మల్లికార్జున పాల్గొన్నారు.

## గుంతకల్లులో పేట్రేగిపోతున్న వీధి కుక్కలు చర్యలు తీసుకోవడంలో విఫలమైన మున్సిపల్ అధికారులు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్): పట్టణంలో వీధి కుక్కలు పెట్రేగిపోతున్నాయి వేల సంఖ్యలో వీధి కుక్కలు గుంతకల్ వీధులలో సంచారం చేస్తున్నాయి ఏ వీధిలో చూసినా వందలాది వీధి కుక్కలే రాత్రి 9 గంటలు అయిందంటే చాలు ప్రజలు బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు ఏ సెకండ్ షో సినిమాకు అర్ధరాత్రి ఊరికి వెళ్లి తిరిగి ఇంటికి పోవాలన్న ఆటోలో కారులో అయితే పరవాలేదు కానీ నడుచుకుంటూ ద్విచక్ర వాహనంలో వెళ్తే మాత్రం కుక్క కాటుకు బలి కావాల్సిందే అయితేనే మాకేం పట్టినట్లు కనపడటం లేదంటూ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నది ప్రతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీ కౌన్సిలర్ కృపాకర్ మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి మరి కౌసర్లు కూడా ఈ వీధి కుక్కల విషయమై కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు అయితే మాత్రం వారు మాత్రం ఈ మాత్రం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారు ఈ నెలలోనే 150 మందికి ప్రజల కుక్కకాటు గురయ్యారని సాక్షాత్తు వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి కౌన్సిల్ సమావేశంలో చెప్పారు అయితే ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో మాత్రం మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారు.

## చంద్రబాబు మోసాన్ని ప్రజలకు తెలియజేస్తాం జులై ఒకటో తేదీ నియోజకవర్గ సమావేశానికి భారీగా తరలి రండి : మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్) : చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్వీర్యం చేసి అబద్ధాల వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ఇంటికి బాబు ఇంకా ఎంత బాకీ పడ్డాడో అనే కార్యక్రమం జూలై ఒకటో తేదీ మంగళవారం కొనుగోలు లో ఉన్న పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు కార్యకర్తలతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ పర్సనల్ ఎంపీపీ జడ్పిటిసి తోపాటు నూతనంగా ఎంపికైన పట్టణ మండల కన్వీనర్లు ఎంపీపీ కోఆప్షన్ సభ్యులు వైఎస్సార్సీపీ నియోజకవర్గ సంఘ కన్వీనర్లు మాజీ ప్రతినిధులు మార్కెట్ చైర్మన్ మాజీ డైరెక్టర్ పోలింగ్ బూత్ నెల్లూరు సోషల్ మీడియా కన్వీనర్లు అనుబంధ నాయకులు మాజీ డీలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ఉదయం 10 గంటలకు పిఎంఆర్ ఫంక్షన్ హాల్ హాజరు కావాలని వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డిజిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీ శివరాం రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

## విద్యార్థులతో అధిక ఫీజును వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాల కళాశాలపై చర్యలు తీసుకోండి హరిత దివ్యంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్): పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు విద్యార్థులతో అధిక ఫీజును అసలు చేస్తున్నాయి అని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆ హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ డిమాండ్ చేశారు ఆదివారంపట్టణంలో ని ప్రభుత్వ ఎస్టీ, బిసి, ఎస్సీ, హాస్టల్స్ ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు కొన్ని ప్రైవేట్ స్కూల్లో అనుమతులు లేకున్నా అనుభవజ్ఞులైన టీచర్లు లేకున్నా వసతులు కల్పించకున్నా లక్షలు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్నారని హాస్టళ్ల పేరుతో అదనపు దోపిడి హాస్టల్ అనుమతి లేకున్నా హాస్టల్స్ నడుపుతున్నారని స్కూల్ లో హాస్టల్ పేరుతో విద్యాసంస్థలు నెలకు ఐదు వేలు చొప్పున సంవత్సరానికి 30వేలు రుపాయులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థలు పై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో రమేష్ రామంజి రామకృష్ణ భాస్కర్ రాజశేఖర్ రెడ్డి మణి చంటి అశోక్ పాల్గొన్నారు.

## జూలై 9నసమ్మెను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 30 (శుభోదయం న్యూస్) : కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు, ఆదివారం స్థానిక బీటీ పక్కీరప్ప భవన్ నందు ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు,కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు,కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు,కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు,ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు,సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు,పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డిఏ లు,సరెండర్ లీవ్స్ ఏన్క్యాష్ మెంట్లు వెంటనే ఇవ్వాలన్నారు, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, ఆటో,హమాలీ,వీధివ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు, ఇతర డిమాండ్లపై జరుగు సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, ఏఐటీయూసీమండల అధ్యక్ష,కార్యదర్శులు సురేష్,ఈశ్వరయ్య,నాయకులు చితంబరి, గురుస్వామి,మునిస్వామి,సత్యా,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి..



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి రూరల్ మండలంలోని యాతలూరు గ్రామానికి చెందిన జంగాలపల్లి పాండురంగారెడ్డి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. నేదురుమల్లి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు జంగాలపల్లి చిరంజీవులు రెడ్డి ఈనెల 11వ తేదీన స్వర్గస్తులైనారు. ఆదివారం చిరంజీవులు రెడ్డి నివాసం వద్ద జరిగిన ఉత్తరక్రియలు కార్యక్రమంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొంతసేపు స్థానిక కార్యకర్తలతో మాటా మంతి తో స్థానిక స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు.

## విష సంస్కృతికి ఆజ్యం.. మీడియాపై దాడి



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): విష సంస్కృతికి ఆజ్యం పోసేలా దుండగులు ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పేర్కొనే మీడియా సంస్థలపై దాడి చేయడం గర్హనీయమని మండల సీపీఐ కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను అణచి వేసే దిశగా స్వతంత్ర మీడియా సంస్థ మహా టీవీ కార్యాలయంపై బీఆర్ ఎస్ పార్టీ దాడి చేసిన తీరును ఖండిస్తున్నామన్నారు. రాజకీయ, ఆర్థిక సామాజిక అంశాల్లో వచ్చిన పెడధోరణలతో రాజకీయ పార్టీల వైఖరిలో మార్పులు విషసంస్కృతికి ఆజ్యం పోస్తున్నాయన్నారు. నిజాలు నిర్భయంగా చెప్పడాన్ని ఓర్చుకోలేకపోవడం, సత్యాలను సమాజం ముందుకు తేవడం భరించలేని స్థాయికి దిగజారడం వల్లనే మీడియాపై దాడులకు పాల్పడటం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని పాతరేసేలా మీడియాపై జరుగుతున్న దాడులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయన్నారు. ఈ దాడులు ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన మూడు స్తంభాలు శాసన,న్యాయ, కార్యనిర్వాహక శాఖలకు తోడుగా నిలిచే నాలుగో స్తంభంగా పేర్కొనే మీడియా సంస్థల మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## యార్లగడ్డ చొరవతో అంగన్వాడి స్థల వివాదం పరిష్కారం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని అంగన్వాడి స్థల వివాదానికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కేవలం గంట వ్యవదిలో నే అధికారులు పరిష్కారించారు. బాపులపాడు మండలం పెరికిడు గ్రామంలో శనివారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యటించారు. కాకులపాడు ఛానల్ కు నీటిని విడుదల చేసేందుకు గ్రామంలోని చింతా సీతయ్య జూనియర్ కళాశాల మీదుగా ఏలూరు కాలవ వద్దకు వెళ్లారు. నీటి విడుదల అనంతరం తిరిగి వస్తుండగా కళాశాల పక్కనే ఉన్న అంగన్వాడి కార్యకర్తలు స్థల వివాదాన్ని యార్లగడ్డకు వివరించారు. అంగన్వాడి భవనం ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని స్థల వివాదం కారణంగా ప్రహరీ గోడ నిర్మాణం ఆగిపోయిందని ఎమ్మెల్యేకి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే



వెంకట్రావు తక్షణం సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యను ఇంతవరకు తన దృష్టికి ఎందుకు తీసుకోరాలేదని అంగన్వాడీ సిబ్బందిని సున్నితంగా మందలించారు. ఎమ్మెల్యే ఆదేశాల మీదకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు గంట వ్యవధిలోనే భూమిని సర్వే చేసి అంగన్వాడీ స్థలానికి హద్దులు నిర్ణయించి మార్కింగ్ చేశారు. దీంతో ప్రహరీ గోడ నిర్మాణానికి మార్గం సుగుమంఅయ్యింది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య కేవలం గంట వ్యవధిలో పరిష్కారం కావడంతో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ యార్లగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని డ్రైనేజీ వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా వెంటనే గ్రామంలోని డ్రైనేజీలు అన్నీ శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువ రేవుని శుభ్రం చేసి మరమ్మత్తులు నిర్వహించాలని యార్లగడ్డ వెంకట్రావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఎమ్మెల్యే హెచ్చరించారు. గన్నవరం నియోజకవర్గంలో పనిచేసే అధికారులకు మాత్రమే స్థానం ఉంటుందని పనిచేయలేని వారు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు వేగిరెడ్డి పాపారావు, దయ్యాల రాజేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ పరమేశ్వర విగ్రహ ప్రతిష్ట 41 రోజుల సందర్భంగా....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండలానికి చెందిన ఇటుగుళ్ళపాడు గ్రామంలో వెలసిన శ్రీ ముచుకుందేశ్వర జ్ఞాన ప్రసూనాంబ దేవాలయంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల శివాలయ పునఃనూతన విగ్రహ ప్రతిష్ఠా 41 రోజులు పూర్తయిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ శేషయ్య, ఆదినారాయణ రెడ్డి, బాలయ్య,కొండయ్య, రమణయ్య, చిన్నయ్య గార్ల ఆహ్వానం మేరకు విచ్చేసి తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారితోపాటు మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, అక్కంపేట రమణారెడ్డి, సావిశెట్టిపల్లె కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, మిద్దెల జగన్మోహన్ రెడ్డి, వడ్డమాను నరసింహారెడ్డి, వంక మర్రి గురివిరెడ్డి, పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి ,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్కల విరంగం స్పందించిన మున్సిపల్ కమిషనర్....






బద్వేల్ నియోజకవర్గ రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలులో పిచ్చికుక్కల దాడిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ నరసింహరెడ్డి. కుక్కల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన కమీషనర్ నరసింహారెడ్డి.ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో తన సొంత ఖర్చులతో బాధితులకు మెరుగైన వైద్యం చేయిస్తున్న కమిషనర్... కుక్కల కోసం గాలిస్తున్న మున్సిపల్ సిబ్బంది.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన బద్వేల్ మీడియా ప్రతినిధులు...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్- శివారెడ్డి (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ బద్వేల్ పట్టణంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వారు, దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు బద్వేల్ పోలీస్ స్టేషన్‌ను చేరుకొని ఎస్ఐ సత్యనారాయణకు మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీలో పలువురు మీడియా సోదరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

## అంబేడ్కర్ గురుకులాన్ని తరలించాలని చూస్తే ఉద్యమం తప్పదు : సీపీఐ, సీపీఎం, యంఆర్పియస్



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారి మఠం మండలంలో తోట్లపల్లి మహా గురుకులంలో ఉన్నపాటుగా ఓపెన్ చేసి తరగతులు నిర్వహించాలని పక్కనే ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను విలీనం చేయాలని చూస్తే సహించమని పార్టీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు శనివారం మఠం లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ సిపిఎం మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974లో ఏర్పాటైన అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎన్నో ఏళ్లుగా సమాజంలో విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లడానికి ఎంతో మందికి జీవిత పాఠాలు నేర్పిన అంబేద్కర్ గురుకులాన్ని తరలించాలని చూస్తే పోరాటం చేస్తామని నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ గురుకులాన్ని తరలించాలని ముందు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏమైనా సమాచారం ఇచ్చారా అని వారు ప్రశ్నించారు. పాఠశాల తరలింపు విషయంలో విద్యా కమిటీ సమావేశం నిర్వహించి ఏమైనా సమావేశంలో తీర్మానాలు చేశారా అని వారు ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు గాని పాఠశాల విద్యా కమిటీ గాని ఏమి సమాచారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సమంజసమా అని వారు ప్రశ్నించారు. తోట్లపల్లి మహా గురుకులం 900 మంది స్టెంత్తో ఉండాల్సిన మహా గురుకులంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి నుండి విద్యార్థులను తీసుకొచ్చి విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని ఉన్నఫలంగా స్కూలు మొదలు పెట్టాలనే ఉద్దేశంతో బ్రహ్మంగారిమఠంలోని ఏళ్ల తరబడి విద్యార్థులను ఉన్నత స్థాయికి అందించిన అంబేద్కర్ గురుకులన్నీ విద్యార్థులు తక్కువ ఉన్నారు, సౌకర్యాలు లేవు, పాఠశాల మరమ్మతుల సాకుతో ఇక్కడ నుండి పాఠశాలను మహా గురుకులంలో విలీనం చేయాలనుకోవడం పనికిమాలిన చర్యగా భావిస్తున్నాం. అవసరమైతే రాబోయే విద్యాసంవత్సరం లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలే తప్ప ఎంతో మంది విద్యార్థులకు జీవిత పాఠాలు నేర్పిన అంబేద్కర్ గురుకులాన్ని చేయవద్దు. విలీనం చేయాలని చూస్తే ఉద్యమం తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు సోమిరెడ్డిపల్లి నారాయణ, చేజర్ల రవి ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఓబన్న విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం దాతల సహకారంతో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



పెద్దారవీడు, శుభోదయం న్యూస్: ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లె గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రమణ చిన్న అంకమ్మ గార్లకు ఒక కుమార్తె ఒక కుమారుడు సంతానం కుమార్తె వివాహం అనంతరం ప్రమాదవశాత్తు కాలు విరిగి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక పింఛన్ రాకపోవటంతో ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ కుటుంబ పోషణ కోసం కుమారుడిని పనుల నిమిత్తం హైదరాబాద్ పంపించి కుమారుని ద్వారా వచ్చిన ఆదాయం సరిపోక ఉండటానికి ఇల్లు లేక పూరి గుడిసెలో నివాసం ఉంటూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వారి బ్రతుకు జీవనం దుర్లభంగా మారడంతో సహాయం చేసే వారు లేక ఎవరైనా దాతల సహకారం కోరగా వెంటనే స్పందించి ఇమ్మడి నాగ సుందరి గారి పుట్టినరోజు సందర్భంగా అన్నపురెడ్డి రమణ గారి కుటుంబానికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి (2000/-)ఆర్థిక సహకారంతో బియ్యము నిత్యవసర సరుకులు అందజేయడం జరిగినది వీరు ఉండడానికి నిలువు నీడ కూడా లేదు కావున ఎవరైనా దాతలు రేకుల షెడ్ నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందచేయగలరని ఆశిస్తున్నారు ఎవరైనా దాతలు రమణ గారి కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేయాలని కోరినారు ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఇమ్మడి నాగసుందరి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే నిత్యం దాతలు ముందుకు వచ్చి ఇటువంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో కాయకాకుల మల్లిఖార్జున రావు మరియు హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

## నిరుపేద గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ వరుసగా 36వ నెల పంపిణీ చేసిన సత్యన్నసేన సభ్యులు



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా తనకల్ మండలం కొక్కంటి క్రాస్ "సత్యన్న సేన " సభ్యుల అధ్వర్యంలో ఆదివారం ఎనిమిది మంది గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సేవలను కరోనా సమయంలో ప్రారంభించి తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ,దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌష్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం(మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన వై సత్య కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రికి గర్భిణీ స్త్రీలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్తర్నసేన సభ్యులు విశ్వనాథ్, సంకు వెంకటరమణ, సోమశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ఉత్సవాల్లో భాగంగా మండల రెండవ మహాసభ కార్యక్రమం తనకల్లు మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. బస్టాండ్ కూడలిలో సిపిఐ పార్టీ జెండాను ఎగరవేసిన అనంతరం పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే పలు నిరాహారాలతో ర్యాలీ చేపట్టి అనంతరం సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో మతసత్వ రాజకీయం జరుగుతోందని పేదవాడి సమస్యలు అలాగే ఉన్నాయని నిరుద్యోగం, ఉపాధి, మార్గాలు కరువయ్యాయని ప్రభుత్వాలు వాటిపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అనేకమంది లబ్ధిదారులకు మొండి చెయ్యే మిగిలిందని వాటిని పరిష్కరించేది ఎవరన్నారు. పేదల సొంతింటి కల కోసం ఎదురు చూస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామన్న హామీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. తనకల్లు మండలంలో నిరుపేదల కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూరాటం నిర్వహించి పేదలు ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని దానిని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తే సహించబోమన్నారు మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో దాదాపు నూరు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాల గురైతే రెవిన్యూ యంత్రాంగం తో పాటు ఇతర శాఖలు ఎలాంటి చర్యలు తీసుకున్నాయి తెలపాలన్నారు. పేదల పక్షాన ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంతరం పోరాటాలు సాగిస్తామన్నారు. సిపిఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి పవన్ మాట్లాడుతూ తనకల్లు నల్లచెరువు కదిరి ఆమడగురు ఒడిసి తదితర మండలాల ప్రజలు ఇక్కడ ఉపాధి లేక బెంగళూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారికి ఉపాధి కల్పించే బాధ్యతపై ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు ఉత్తుత్తి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసే ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉపాధి కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే తిరుగుబాటు తప్పదన్నారు ఇప్పటికే పలు మండలాల్లో పనులు చేయకుండా బిల్లులు చెల్లించే కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని త్వరలోనే బట్ట బయలు చేసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కొత్త రూపురేఖలు దిద్దుతామన్నారు. ఉపాధి హామీ పథక చట్టం అమలు సిపిఐ పార్టీ పోరాటలతోనే సాధ్యమైంది అన్నారు. ప్రజల సహకారంతో భారత కమ్యూనిస్టు పార్టీ మండల రెండో మహాసభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీ సానుభూతిపరులకు మండల కన్వీనర్ రెడ్డప్ప కృతజ్ఞతలు తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్ ఇగ్బాల్ తలుపుల మండలం సిపిఐ కన్వీనర్, కదిరి పట్టణ సహాయ కార్యదర్శి మధు నాయక్ ఈశ్వరయ్య డి హెచ్ పి ఎస్ నాయకులు గాండ్లపెంట సిపిఐ మండల కన్వీనర్ శ్రీరాములనాయుడు రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ కదిరి పట్టణ సహాయ కార్యదర్శి అసన్ రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర మండల సిపిఐ పార్టీ మహిళా నాయకురాలు సుగుణమ్మ,నాగమని గీత అనసూయమ్మ బాలు రెడ్డెప్ప శ్రీనివాసులు వెంకటేష్ తోపాటు పార్టీ కార్యకర్తలు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారించాలి మహిళల ఆగ్రహం, ఖాళీ బిందెలతో నిరసన

సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): త్రాగునీరు రాక మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు గత కొన్ని రోజులుగా త్రాగునీరు రావడంలేదని దూర ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామని వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని, మాధవరం,1 వెంకటేశ్వరపురం గ్రామం రోడ్ నెంబర్11 నందు నివాసమున్న మహిళలు ఆదివారం వెంకటేశ్వరపురం గ్రామంలో సుమారు 20 కుటుంబాలకు గత కొన్ని రోజులుగా త్రాగునీరు రావడంలేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళ లక్ష్మీ మాట్లాడుతూ త్రాగునీరు రాక దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నామని సంబంధిత అధికారులు మా ప్రాంతంలో పర్యటించి త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఎన్నిసార్లు చెప్పినా కూడా సమస్య పరిష్కారం చేయలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత మహిళలు పారిజాతం, పద్మావతి, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ, వెంకటసుబ్బమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ కోరగా వెంకటేశ్వరపురం గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకై ఆ ప్రాంతానికి వెళ్లి, సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## అటవీ, ప్రాంతాలలో పోలీసులు అనుమానిత ప్రదేశాలలోతనిఖీలు

సిద్ధవటం మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): భాకరాపేట, సిద్ధవటం, ప్రధాన రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి లోని పోలీస్ బెటాలియన్ సమీ పాన, కనుమలోపల్లి ఫారెస్ట్ బీట్ నందు కొన్ని అనుమానిత ప్రదేశాలలో సిద్ధవటం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు మండలంలోని, సిద్ధవటం, భాకరాపేట ప్రధాన రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కనుమ లోపల్లె ఫారెస్ట్ బీట్ నందు ఆదివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆదేశాలతో మండల ఎస్సై మహమ్మద్ రఫీ సూచన మేరకు పోలీసులు ఓపెన్ డ్రింక్, మరియు,జూదం అరికట్టేందుకు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, మాట్లాడుతూ జూదం, ఓపెన్ డ్రింక్ అరికట్టేందుకు ఉన్నతాధి కారుల ఆదేశాలతో తనిఖీలు చేపట్టామని ఈ గాలింపు చర్యలు కొన్ని అనుమానిత ప్రదేశాలలో మాత్రమే తనిఖీలు చేపడతామని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో, స్థానిక పోలీసులు, శివప్రసాద్, రాముడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సాదత్ అలీ ఖాన్



తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): మదనపల్లి పట్టణం లోని రామ తులసమ్మ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం మదనపల్లి వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యులు నవాజ్ భాష మేనల్లుడు ఈక్రమ్ అక్బరీ వివాహ కార్యక్రమంలో కదిరి వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీ ఖాన్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యులు నవాజ్ భాషా మరియు సాదత్ అన్న గారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

## . టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్






తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులతో కలసి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట ప్రసాద్ పాల్గొన్నారు.

## వై.కా.పా ప్రతి కార్యకర్తకు తోడగా ఉంటా హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపికమ్మ





లేపాక్షి మండల రిపోర్టర్ - అమరేష్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలో ని పులిమితి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి గారి భార్య ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించిన హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ శ్రీమతి టి ఎన్.దీపికమ్మ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశ్వర్థనారాయణ, మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులు రమేష్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు మల్లన్న, భాస్కర్ రెడ్డి, సురేష్ రెడ్డి, తిప్పన్నా, చంద్ర, రామంజి, నరసింహులు, రామకృష్ణారెడ్డి, రవికుమార్, రామంజి, షాకీర్, అన్సర్, చాందు, చాంద్బాషా, గంగరాజు, నవీన్, కిరణ్, హరీష్, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిని నటి ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు






తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), జూన్ 27: ఇటీవల శాసన మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సిని నటి ఎమ్మెల్సీ విజయశాంతి గారిని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూనియన్ లీడర్స్ గా కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు.ఏవైనా సమస్యలుంటె తనని సంప్రదించాలని ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్మికులకు, పేద ప్రజలకు అండగా ఉంటుంది అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా, ఆఫీస్ కోర్డినేటర్ కే.సురేష్, జాయింట్ సెక్రెటరీస్ నాగార్జున, యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాత్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




రేగొండ, మండలం రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండలంలోని భాగిర్తిపేట గ్రామ యువకులు బొక్క శంకర్,బోనగిరి సుమన్ లు తమ సేవా భావాన్ని చాటుకున్నారు.గ్రామ ప్రజల ఆరోగ్య రీత్యా ధాత్రి ఆర్థోపెడిక్, సైకియాట్రీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అవకాశాన్ని సుమారు 300 మందికి పైగా ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ అంబటి అజయ్ కుమార్ సారథ్యంలో వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా షుగర్,బీపీ వంటి పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఎముకలు,కీళ్లు, వెన్నెముక,కీళ్ల మార్పిడి వంటి వ్యాధులకు పరీక్షలు చేసి పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధాత్రి హాస్పిటల్ డాక్టర్ అంబటి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. భాగిర్తిపేట గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ధాత్రి ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా శంకర్,సుమన్ లు ధాత్రి హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరంలో సిబ్బంది రాహుల్, అక్షయ, మాధురి, గ్రామ యువకులు బొక్క భాస్కర్, పెండెల శంకర్, పెండెల ఉపేందర్, పసుల స్వామి, పెండెల అనిల్, మంద జీవన్, బొక్క కిరణ్, పసుల జక్కీ, మంద చిట్టీ బాబూ, పసుల సుమన్,పంచాయతీ సిబ్బంది సౌందరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ
## పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం
## పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జూన్29: గజ్వేల్ మండలం జాలిగామ



గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదింటి కల నెరవేర్చడమే లక్ష్యమని



అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం అని. దేశ చరిత్రలోనే తొమ్మిది రోజుల్లో రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, దిగులు తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,భూమ్ రెడ్డి హనుమంత రెడ్డి, జయాల వేణుగోపాల్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, రాజలింగం గౌడ్, బుచ్చిరెడ్డి, శాంతం స్వామి, నాయకులు నాయకం శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతి పాదికన పూర్తి చేసి
# ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికాన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల14 వ మహాసభ నర్సాపురం గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు.ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు గీత పని వారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు,కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని,సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం,దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ,అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి



బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,బండి జంగమ్మ,ఎండీ ఇమ్రాన్,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, మరుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపల్పుల మల్లేశం, సల్వాద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, అంబటి అంజయ్య, మారోజు నరసింహ చారి,సుద్దాల సాయికుమార్, నార్కెట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి,మేడి దేవేందర్,పోశబోయిన బొందయ్య,చేగురి పాపయ్య,సాలిగంజి కృష్ణ కుమార్,బోడ సునీత,రేణుక, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ మహాసభ చర్చించి కింది తీర్మారాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.వలిగొండ మండలంలో ఉన్నటువంటి సాగునీటి కాలువలు, భీమలింగం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగనిరు అందించాలి.భీమలింగం కాల్వను వెల్వర్తి నుండి 5 మీటర్ల వెడల్పుతో చివరి ఆయకట్టు ఆయన దుపెల్లి ఎల్లమ్మ చెరువు వరకు పొడిగించి పూర్తి చేయాలి,వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి.విద్యుత్ ట్రాన్స్ ఫారం రిపేరు సెంటర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి,మూసి నది ప్రక్షాళన చేసి వ్యవసాయ రంగానికి స్వచ్ఛమైన నీరు అందించాలి,ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బాకాయిలను వెంటనే విడుదల చేసి పని దినాలను పెంచాలి.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి.

## మరణించిన వ్యక్తి
## కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అర్రూర్ గ్రామానికి చెందిన బోళ్ల శేఖర్ అనారోగ్య కారణాల వల్ల మరణించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు10,000/ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితలకరుణాకర్,సెవధల్ ఉపాధ్యక్షుడు కోపుల బాలరాజు,పాల సంఘం డైరెక్టరులు బుర్రశ్రీ శైలం,రెబస్ సత్తయ్య,దమెర అంజయ్య,జినుకల మల్లేష్,మర్రి ముత్యాలు,రెబస్ నరసింహ,అర్జున్,దోతీ కిష్టయ్య,మర్రి నాగరాజు,సిద్ధయ్య, నిమ్మల రామచంద్రు, బోళ్ళ నరసింహ, లింగస్వామి,ఉధేష్, కృష్ణ వేముల ఎటయ్య, కసిరబోయిన మహేష్, వేంకటేశ్, అంజయ్య,చిలకమరి శ్రీనివాస్ చారి,రెబస్ నరేష్,ఐలపాక స్వామి,పందిరి సంపత్,ఆకుల మచ్చగిరి,బోలుగుల రాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి
## దేవస్థానంలో ఉచిత ప్రసాద వితరణ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఈ ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి కార్యనిర్వాహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు,అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివ కుమార్ (శుభోదయం న్యూస్),జూన్ 29: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని ఆరో వార్డ్ లోని ఎస్ బిఐ కాలనీ,చందూలాల్ బౌలి,కుమ్మరిగుట్ట ప్రాంతాల్లో రూపాయలు 50 లక్షల కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో భూగర్భ డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ.. స్థానిక కాలనీ వాసులు కోరినట్టు పార్కు, కమ్యూనిటీ హాల్ ల అభివృధి కోసం మన స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ సహకారంతో చేపడతామని తెలిపారు.రానున్న రోజుల్లో మన పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే మిగతా వార్డులలో కూడా దశలవారీగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు కేశవ్ రెడ్డి గారు,బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్,వార్డ్ మాజీ అధ్యక్షులు అజయ్,అభిలాష్,నరేందర్,మహిళా నాయకులు అంజలి,సునీత,స్వరూప,అనురాధ కాలనీ వాసులు సాయి,నరేష్ జైన్,గౌతం జైన్,శ్రవణ్ కుమార్, ముర్గేషన్,నర్సింగ్ రాజ్,తిరుపతి,రాజు జైన్,దేవేందర్ రెడ్డి మరియు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలపై
## గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి
## పెద్దపల్లి శాసనసభ్యులు
## చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -29: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్ లో సంస్థాగత ఎన్నికల సందర్భంగా ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్. సంగీతం శ్రీనివాస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని



కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారనీ మండిపడ్డారు. గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉన్నాడులే మన కోసం తిరుగుతాడు అనుకుంటారనీ అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పకుంటే మీకే నష్టం జరుగుతుందన్నారు.ఎన్నికల ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఎమ్మెల్యే గా నేను గెలవడానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు. మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, తిరుపతి రెడ్డి, గండు సంజీవ్ మరియు సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు మరియు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు, మరియు మాజీ జడ్పీటీసీ లు, ఎంపీపీ లు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు నాయకులు కాంగ్రెస్ పార్టీ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ
## ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ఘనంగా సన్మానం




తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూన్ 29: కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీ గణేష్ గెలిచి ఏడాది పూర్తయిన సందర్భంగా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో బొల్లారం లోని రిసాల బజార్ లో ఆదివారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ..తనను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించి ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పించిన కంటోన్మెంట్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ కంటోన్మెంట్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కంటోన్మెంట్ కు నిధులు కూడా వేగంగా మంజూరు అవుతున్నాయని ఆయన కంటోన్మెంట్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మాజీ బోర్డు మెంబర్ లోక్‌నాథ్ ,సీనియర్ నాయకులు కే.జి.రాజు, ఉదయ్, రామన్, , పి.డి అశోక్, ప్రీతిరాజ్, భీమ్ రావు, ఉదయ్ కుమార్, రవి, అశోక్ కుమార్, ఉమేష్, హయత్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ కు అదనపు
## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ -29: సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం అదనపు జ్యుడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్యబీ 43, తేదీ: 27.06.2025 ద్వారా సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ కు అదనపు కోర్టు మంజూరీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు లకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, పబ్బతి లక్ష్మీ కాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, మాదూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాల కిషన్ ప్రసాద్, ఆకారపు సరోత్తం రెడ్డి, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్ తో పాటు పలువురు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో
## ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం
### అతి త్వరలో కోటి రూపాయల
### సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి




అమీన్పూర్, (శుభోదయం న్యూస్): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళు తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణ ల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన



కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడ గ్రామ పరిధిలో బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

**అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్**




అమీన్పూర్ : (శుభోదయం న్యూస్ ): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో అమీన్పూర్ బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్న అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా




ఉంటాయని అన్నారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారం మరియు ఎమ్మెల్సీ చిన్నమయల్ అంజిరెడ్డి సహకారంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా మ వంతు సహాయ సహకారాలు ఈ ప్రాంత ప్రజలకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీ సొసైటీ అధ్యక్షులు మల్లేశం. ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్.క్యాషియర్ బీరయ్య యాదవ్. శుభాన్ సొసైటీ డైరెక్టర్స్ .అరవిల్లు కాలనీ సొసైటీ అధ్యక్షులు కోళా రాజు. హనుమంత్ రెడ్డి.మరియు అమీన్పూర్ బిజెపి మండల సీనియర్ నాయకులు సముద్రాల రాకేష్ గుప్తా.మండల ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీధర్ రెడ్డి.నాయి కోటి మహేందర్. మండల ప్రధాన కార్యదర్శి నలగోని రాజ్ కుమార్ గౌడ్ యువమోర్చా మండల అధ్యక్షులు ముత్యాల వెంకటేష్. ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మహేర్ ప్రసాద్ ముదిరాజ్.మండల కోశాధికారి రామకృష్ణారెడ్డి. మండల సెక్రెటరీ వెంకట్రావు. మండల్ కౌన్సిలింగ్ సభ్యులు కల్వకుంట్ల రాకేష్.సుధాకర్ రెడ్డి.శ్రీనివాస్.శక్తి కేంద్ర ఇన్చార్జులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి కుమార్ గౌడ్ తిరుపతిరెడ్డి అడివయ్య భూత అధ్యక్షులు రంజిత్ చిన్న రాయల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి నూతన గుడి నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తా

**సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**





గుమ్మడిదల, (శుభోదయం న్యూస్) : ఆదివారం రోజున సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని కలిసిన జిన్నారం లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి గుడి నిర్మాణానికి సహకారం అందించాలని అడగడం జరిగింది. వెంటనే స్పందించిన గోవర్ధన్ రెడ్డి గుడి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఎల్లవేళలా దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని ఆయన అన్నారు. జిన్నారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భోజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మంద రమేష్, లింగం, బ్రహ్మేం దర్ గౌడ్, వెంకటేష్, ఏర్పుల శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి, అంజిరెడ్డి, నిఖిల్ గౌడ్, అనిల్,వినేష్, భాస్కర్,వెంకటేష్,నర్సింలు, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానెల్ ప్రధాన ప్రధాన కార్యాలయం దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు

ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం రాజా



హైదరాబాద్, శుభోదయం న్యూస్: మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి గర్హనీయం. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియచేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలి. ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏపీఐజెఏ రాష్ట్ర అధ్యక్షులు యం రాజా డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై హత్యాయత్నానికి పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీ తీరును ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు మేరకు తన విధుల్ని నిర్వహిస్తున్న మీడియాపై ఇలాంటి దాడులు అప్రజాస్వామికం.తీవ్ర అభ్యంతరకరం వార్తలు కథనాలపై అభ్యంతరాలు అభ్యంతరాలు ఉంటే, రాతపూర్వక ఖండించవచ్చు, ప్రసారం చేయమని ఒత్తిడి తేవచ్చు, లేదా తమ పరువుకు భంగం కలిగిస్తుందని భావిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు, మరి ఇలా భౌతిక దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని మీడియా స్వేచ్ఛ ను స్వాతంత్రాన్ని నీరుగార్చలేరని నాయకులు తెలుసుకోవాలి. మహాన్యూస్ సంస్థకు, సిబ్బందికి, మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణకు యూనియన్ తరపున సంఘీభావం ప్రకటిస్తున్నామని ఏపీఐజెఏ రాష్ట్ర అధ్యక్షులు య.రాజా పేర్కొన్నారు.

# తెలంగాణలో వాహన లైసెన్సుల అవినీతి బ్రోకర్ల దందా, ప్రజల ప్రాణాలకు ముప్పు

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ

సమక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కట్కూరి సందీప్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్- 29: తెలంగాణ రాష్ట్రంలో వాహన లైసెన్సుల జారీ వ్యవస్థలో అవినీతి ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ ఆర్టీవో కార్యాలయాలు, అక్కడి అధికారుల దృష్టిలో బ్రోకర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. సరైన పరీక్షలు లేకుండా డబ్బు బలంతో లైసెన్సులు పొందడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. బ్రోకర్ల హవా: లైసెన్సులపై కమర్షియలైజేషన్ తెలంగాణ ఆర్టీవో కార్యాలయాల్లో నిర్దిష్టమైన నియమాలను పక్కనబెట్టి, లైసెన్సుల ప్రక్రియను బ్రోకర్లు పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. రూ.5000 లేదా అంతకంటే ఎక్కువ డబ్బు చెల్లిస్తే, అవసరమైన డ్రైవింగ్ పరీక్షలు లేకుండానే లైసెన్సులు జారీ చేస్తున్నారు. ఈ విధానం వల్ల నైపుణ్యరహిత డ్రైవర్లు రోడ్లపైకి వచ్చి, ప్రమాదాలకు దారితీస్తున్నారు. అర్హత లేని లైసెన్సులు:.. డ్రైవింగ్ నైపుణ్యాలు లేకున్నా, కేవలం డబ్బు చెల్లించి లైసెన్సులు పొందడం ప్రజల భద్రతకు ముప్పు.ప్రాణనష్టం:సరైన నైపుణ్యం లేకుండా డ్రైవర్లు రోడ్లపైకి వస్తుండటంతో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం ఎక్కువవుతున్నాయి. ప్రభుత్వ అధికారుల మౌనం. బ్రోకర్ల వ్యవస్థ గురించి తెలిసినా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. బాధ్యత ఎవరిది? లైసెన్సుల మంజూరుకు సంబంధించి అధికారులు, బ్రోకర్లు, లేదా లైసెన్సు పొందిన వ్యక్తులలో బాధ్యత ఎవరి మీద నిఖరంగా నిర్ధారించాలి. మీడియా చర్చ లేకపోవడం. ఇటువంటి సామాజిక సమస్యలపై మీడియా సరైన ప్రచారం చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. బ్రోకర్ల ప్రవేశానికి నిషేధం. ఆర్టీఏ కార్యాలయాల్లో బ్రోకర్ల ప్రభావాన్ని పూర్తిగా తొలగించి, ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలి. లైసెన్సుల జారీ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దుర్వినియోగాన్ని తగ్గించాలి. బ్రోకర్లతో చేతులు కలిపిన అధికారులను గుర్తించి, వారి పై చర్యలు తీసుకోవాలి. నైపుణ్య పరీక్షల ప్రక్రియను కఠినతరం చేసి, అర్హులైన వారికే లైసెన్సులు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో వాహన లైసెన్సుల అవినీతి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఆర్టీవో కార్యాలయాల్లో జరిగే అక్రమాలపై చర్యలు తీసుకోవాలి. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, లైసెన్సుల ప్రక్రియలో పారదర్శకతను తీసుకురావాలి. సమాజం ముందడుగు వేయాలంటే, ఇలాంటి అవినీతిని అరికట్టడం అత్యవసరం.అన్నారు.

## హైదరాబాద్ ఎయిర్పోర్ట్లో యలమంచి ఉదయ్ కిరణ్ కి

**-ఘన స్వాగతం, మియాపూర్ ఆర్ బీఆర్ కాంప్లెక్స్ లో సంబరాలు**

హైదరాబాద్ ఎయిర్పోర్ట్కు చేరుకున్న సందర్భంగా, యలమంచి ఉదయ్ కిరణ్ కి మియాపూర్ యువజన సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల గౌరవ డాక్టరేట్, సేవా రత్న అవార్డులు అందుకున్న సందర్భంగా, ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్లోని ఆర్ బిఆర్ ప్రాంగణంలో వైభవంగా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గౌరవార్థంగా కేక్ కటింగ్, పటాకులతో నిర్వహించిన ఈ వేడుకలు, స్థానిక యువతలో ఉత్సాహం నింపాయి, యలమంచి సేవా పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించాయి.ఈ సత్కార కార్యక్రమంలో వినోద్, రాకేష్, నాని, వంశీ, నాగ సాయి, ప్రవీణ్, రత్నాచారి, సింహాచలం, వంశీ, తులసి, అభిజీత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం**

**-అతి త్వరలో కోటి రూపాయల సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి**

: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పఠాన్ చేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని. మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ, ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని, వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కవిత వ్యాఖ్యలను ఖండించిన -టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్..కట్ట వెంకటేష్ గౌడ్

కేసీఆర్ కురాజకీయ బిక్ష పెట్టిందే మా తెలుగుదేశం పార్టీ తెలంగాణ సెంటిమెంట్ తో పది సంవత్సరాలు తెలంగాణ ప్రజల రక్తం పీల్చుకొని తాగిన మీరు, చంద్రబాబు నాయుడుని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు కాలేశ్వరంలో చేసిన దోపిడీ వెలకట్టలేనిది, తెలంగాణలో బతుకమ్మలే ఎవరికి తెలియనట్టుగా బతుకమ్మలాడిచ్చి వేలకోట్లు దోచుకోమని బడుగు బలహీన వర్గాల బతుకులు నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ తెలిపారు. ప్రపంచ మహిలా లోకమే తలదించు కునేటట్టుగా లిక్కర్ స్కాం చేసి భారతదేశంలో ఆర్థిక మూలాలని దెబ్బ కొట్టిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచినావు ఇలాంటి దుర్మార్గము మహిళవు చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు నీకెక్కడిదమ్మా నిన్నటి వరకు మీ అన్న దుర్మార్గుడని ఒక డ్రామా ఆడి మళ్లీ పోయి నీఅయ్యా సంకన చేరి పూటకు ఒక మాట మాట్లాడే చరిత్ర మీది, ఫోన్ టాపింగుతో ఎంతోమంది మహిళల జీవితాలను సర్వనాశనం చేసిన నీచ చరిత్ర, వ్యాపారస్తుల ఫోన్లు టాప్ చేసి ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులలో వాటాలు తీసుకున్న దుర్మార్గం చరిత్ర మీది, మీ అయ్య మొదటి సారి గెలిచింది. తెలంగాణ సెంటిమెంట్ తో రెండోసారి గెలిసింది. ఫోన్ టాపింగ్ తో అంతేతప్ప మీరు గొప్పోళ్ళు కాదు చరిత్రహీనులు అని గుర్తుపెట్టుకోండి బనకచర్లపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ఓట్ల రాజకీయాలతో అవగాహన రాయిత్యంతో మాట్లాడుతున్నారు అని అన్నారు. సముద్రంలో కలిసిపోయే నీరును బనకచర్లకు మలుపుకొని రాయలసీమ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా చేయాలని సంకల్పంతో చంద్రబాబు నాయుడు చూస్తున్నారు. అంతే తప్ప తెలంగాణపై ప్రేమ లేక కాదు, తెలంగాణను అభివృద్ధి చేసిందే చంద్రబాబు నాయుడు విజన్ 20 - 20 అభివృద్ధి ఫలాలు తింటూ గొప్పలకు పోవడం సరికాదని కాంగ్రెస్ బీఆర్ఎస్ కు హెచ్చరిస్తున్నా రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే మీరు మీ పార్టీ కనుమరుగైపోవడం ఖాయం భారతదేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులు చంద్రబాబుని ఆదర్శంగా తీసుకున్నరు. అంత గొప్ప విజన్ కలిగిన నాయకుని ఏదో విధంగా విమర్శిస్తే హైలెట్ అయిపోతాను అనుకుంటున్నావేమో ఆవిరై పోతావు జాగ్రత్త అని హెచ్చరించారు.

## మెదక్ ఎంపి రఘునందన్ రావు ను పరామర్శించిన -ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి

**ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.**

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం. రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి.

టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం పటిష్ట పరచడంలో టియస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ముందు ఉండాలని, టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పనిచేసే ఆయా ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహణకు అదనపు సమయం కేటాయించాలని కోరారు.ఈవిద్య సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు సకాలంలో అందించి నందుకు, ఈసారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు అందించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల అవసరమేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అలా కాకుండా జిల్లా కేంద్రానికి, హైవే లకు దగ్గర్లో గల ప్రాంతాలకు ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం డిప్యుటేషన్లు చేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీరు మారకపోతే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని హెచ్చరించారు. పిఆర్సి గడువు తీరినందున పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మరో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి మాట్లాడుతూ జూలై చివరి నాటికి సంఘ సభ్యత్వం పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, బి. అరుణ కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నరసింహ, యాట మధుసూదన్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, చిన వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, ఆడిట్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నర్సింహ్మా మూర్తి, భాను ప్రకాష్, గిరి యాదగిరి, యరనాగుల సైదులు, శ్రీలత మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి

కోదాడ పశువుల సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు ఆదివారం కోదాడ సంత జరుగుతున్న తీరు రహదారి బిల్లులు మౌలిక సదుపాయాలు పరిశీలించి వ్యాపారస్తులతో మాట్లాడుతూ సంతలో తాగునీరు పరిశుభ్రత మౌలిక సదుపాయాలు కల్పించి కొనుగోలుదారుడు అమ్మక దారులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సంతలో వ్యాపారాలు సజావుగా జరిగేందుకు పాలకవర్గం సిబ్బందితో కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని పనిచేస్తున్నామన్నారు. సంతలో పేకాటడితే సహించేది లేదని ఎవరైనా వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లయితే తనకు సమాచార ఇవ్వాలని రైతులకు వ్యాపారస్తులకు చైర్పర్సన్ తెలిపారు.ఆంధ్ర తెలంగాణ ఇతర ప్రాంతాల నుండి సంతకు వచ్చేపోయే పశు వుల వాహనాలను ఆపి కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యాపారస్తులు చైర్పర్సన్ ను చెప్పగా వ్యాపారస్తుల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కటిగా వారి సమస్యను పరిష్కారం చేస్తున్నామన్నారు కొనుగోలుదారుడు అమ్మకదారుడు నిర్భయంగా సంతలో నేవ్యాపారులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచనలు సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల తోనే అభివృద్ధిలో కోదాడ ముందుకు దూసుకుపోతుందన్నారు.

## బీసీ కుల జన గణన చేపట్టాలి జూలై 14న కలెక్టరేట్ల ముందు ధర్నా. చింతకింది కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిలి.

బీసీ ఉద్యమాలకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా తక్షణమే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని కుమారస్వామి డిమాండ్ చేశారు,తమ్మెర భవన్ లో వలబోజు వెంకన్న అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజుతో కలిసి కుమారస్వామి మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో వెనక్కి నెట్టివేయబడ్డారనీ,గత మూడున్నర దశాబ్దాలుగా బీసీలు అన్ని రంగాల వారు ఉద్యమాలు చేస్తున్నా అగ్రకుల పార్టీలు పట్టించుకోకపోగా, అగ్రకులాలు పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఆగమేఘాల మీద తీసుకువచ్చి అమలు చేస్తున్నారన్నారు.ఈడబ్లూఎస్ రిజర్వేషన్లకు బీసీలు వ్యతిరేకం కాదన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తరహాలోనే బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి తక్షణమే జనాభా లెక్కలతో 2025సంవత్సరం లోనే దేశవ్యాప్తంగా కుల జనగణన చేపట్టాలన్నారు.తమ ప్రభుత్వం కుల జనగణనకు వ్యతిరేకమంటూ ప్రకటించిన మోడీ ప్రభుత్వం,బీసీల ఉద్యమాలను చూసి కులజనగణన చేస్తామని చెప్పుతూనే 2028 వరకు కుల గణన చేస్తాననీ చెప్పడం బీసీలను మోసం చేసేందుకే అన్నారు.రాబోయే జనరల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందే ఎత్తుగడ తప్ప మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదనేది తేలిపోయిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ల కోసం చేసిన చట్టాన్ని తక్షణమే కేంద్రం ఆమోదించకుండా తమ అగ్రకుల పక్షపాతాన్ని ప్రదర్శిస్తున్న దన్నారు.కులజనగణన సర్వే 2025, లోనే చేపట్టాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలనీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జూలై 14 వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరపతలపెట్టిన ధర్నాలో బీసీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.. గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు.కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు.ఈసమావేశంలో కిలా వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు మౌంట్ కుమారస్వామి,నల్లతీగల కుమార్,వరంగల్ మండల నాయకులు చంద్రశేఖర్, నర్సంపేట పట్టణ కన్వీనర్ మహాదేవుని జగదీష్, నల్లబెల్లి మండల కన్వీనర్ చీకటి ప్రకాష్, నర్సంపేట మండలాధ్యక్షులు కమ్మాల వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి.దయాకర్ రావు ఆదేశాల మేరకు

మహబూబాబాద్ త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై పెద్దవంగర మండలం 1.వడ్డేకొత్తపల్లె . పోచారం.బొత్తల తండ2.బొమ్మకల్ .ఆర్ సి తండ.ఆర్ కె తండ. కాంద్య తండ3. కొరిపల్లి .మొత్యతండ .టిక్య తండముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు. ఐలయ్య పెళ్లిలో దావత్లో అడ్డకాడ. భూమి కడ బస్సుల ఆటోలలో కాలనీలో ఉర్లల్లల్ల ప్రతి దగ్గర చర్చ జరపాలి. అట్లనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజలలో చర్చించాలని కోరారు.......కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదు..? కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదు..? కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదు.? ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేదు..? కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఎందుకు ఇస్తలేరు..? దళిత బంధు 10 లక్షలు కాదు. 12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరు..?? రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలి ..!! కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదు..? ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు..? జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదు..? లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింద్రు..? ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదు దొంగ ముఖ్యమంత్రి..?? నియోజకవర్గంలో తన ఎంఎల్ఏ జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా. అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీతం ఖర్చు చేశారో చెప్పాలని కోరారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల.రామచంద్రయ్య శర్మ మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం.సంజయ్ మండల నాయకులు శ్రీరాం.సుధీర్ దుంపల.సమ్మయ్య రసాల.సమ్మయ్య కనుకుంట్ల.వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన.కుమారస్వామి రెడ్డబోయిన.గంగాధర్ ఆరుట్ల.వెంకట్ రెడ్డి కుకట్ల.వీరన్న భూక్యా.శ్రీను మాజీ ఎంపీటీసీలు పసులేటి. వెంకటరామయ్య ఎర్ర.వెంకన్న మాజీ సర్పంచ్లు దంతలపల్లి. సాయిలు నునవత్.బాలు నాయక్ దరావత్.బీమా నాయక్ మాజీ మండల కోఆప్షన్ మెంబర్ యండి.ముజిబుద్దీన్ రైతు కోఆర్డినేటర్ బొమ్మిడ్డి.కృష్ణ రెడ్డి మాజీ ఉప్పసర్పంచ్లు మొరిగడుదుల.శ్రీనివాస్ గిరిగని. ఐలయ్య బొల్లు.ఉషయ్య మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసాని.రామ్మూర్తి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక.భిక్షపతి యూత్ నాయకులు కూతురు.అనుదీప్ కేశబోయిన.సుభాష్ గిరిగాని.రవి బొల్లు.సతీష్ కుకట్ల.యకన్న పొడిశెట్టు సమ్మయ్య బొల్లు.కుమారస్వామి మద్దెల.నరేష్ దంతలపల్లి.శ్రీనివాస్ ఎడ్ల.చిరంజీవి కేశబోయిన.సొంబాబు వెలిశాల. శ్యామ్ దంతలపల్లి.జనార్ధన్ మంచినీళ్ల.నవీన్ కేశబోయిన.రామరాజు మల్లేష్ వెంకన్న యాకయ్య మహేందర్ సాయికుమార్ సురేష్ జగన్ రాజు యాదగిరి పరమేష్ యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి.

షాద్ నగర్ )మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటని,దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేస్తున్నారు ఏఐఎస్ఎఫ్.రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్..శనివారం హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మహా న్యూస్ కార్యాలయంపై ఘటన ఖండిస్తూ ప్రజా సంఘాలతో కలసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ...మీడియా కార్యాలయం పై దాడి అంటే వ్యక్తుల స్వేచ్ఛ పై దాడి చేసినట్లే నని,అలాంటి వారిని ప్రభుత్వం వదిలేపెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు.గత పది ఏళు ్ళ తెలంగాణ రాష్ట్రాన్ని ఎలిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ కూడా మీడియా ను వార్తలు రాయకుండా అడ్డుకుని,మళ్ళీ అదే దాడులను చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.కార్యాలయం పై దాడికి పాల్పడిన దుండగులను,అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలాని డిమాండ్ చేశారు. మీడియా కార్యాలయాలపై దాడులు జర్నలిస్టులపై బెదిరింపులు చేయడం చాలా హేయమైన చర్య సిగ్గుచేటు అయిన విషయం ఇది ఇలాంటి వారికి సహకరించే వ్యక్తులను కూడా వదలొద్దని కోరారు.

# విటమిన్ D లోపం.. తాజా అధ్యయనంలో షాకింగ్ నిజాలు







: శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అవసరమైన పోషకాల్లో విటమిన్ 'D' కూడా ఒకటి. సూర్యరశ్మి ద్వారా నేరుగా శరీరంలో విటమిన్ D ఉత్పత్తి అవుతుంది. ఇక ఎముకలను ఆరోగ్యంగా ఉంచటంలో, చర్మ ఆరోగ్యానికి, కండరాల పనితీరును మెరుగుపర్చటంలో, రోగనిరోధకశక్తి పెంచేందుకు ఎంతో ఉపయోగ పడుతుంది. అయితే, ఇటీవల కాలంలో చాలా మందిని విటమిన్ D లోపం వేధిస్తోంది. ఈ క్రమంలో

తాజా అధ్యయనం షాకింగ్ విష యాలను వెల్లడించింది. అపోలో ఆస్పత్రిలోని వైద్య బృందం.. హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్, డీఆర్‌డీఓ, హైదర్‌గూడ, జూబ్లీహిల్స్‌తోపాటు ఇతర జిల్లాల్లో తమ క్లినిక్‌లకు వచ్చిన 17,321 మందిలో విటమిన్ D పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో ఏకంగా 14,238 మందిలో విటమిన్ D లోపం ఉన్నట్లు గుర్తించింది. దీంతో వైద్యులు ప్రజలకు పలు హెచ్చరికలు జారీ చేశారు. శరీర ఆరోగ్యానికి విటమిన్ D తప్పనిసరని, ఎముకలు, కండరాల ఆరోగ్యానికి ఇది కీలకమని సూచిస్తున్నారు. సూర్యరశ్మి ద్వారా ఈ విటమిన్ శరీరంలోకి చేరుతుందని, ఇళ్లు, కార్యాలయాల్లో రోజంతా ఏసీలకు పరిమితమవ్వకుండా ఉదయం పూట కాసేపు కచ్చితంగా సూర్యరశ్మిలో ఉండాల ంటు న్నారు. జంక్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని సరైన పోషకాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. విటమిన్ %ణ% లోపం వల్ల పిల్లల్లో రికెట్స్ అనే వ్యాధికి, పెద్దల్లో బోలు ఎముకల వ్యాధికి, మానసిక స్థితిలో మార్పులు, కుంగుబాటు, ఇతర మానసిక రుగ్మతలకూ కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక సూర్యరశ్మి కాకుండా పుట్టగొడుగులు, ఒమేగా-3 ఫ్యాట్స్ ఉండే చేపలు, గుడ్డు సొన, సోయాపాల్లో విటమిన్ %ణ% కొంతవరకు ఉంటుంది. వీటిని ఆహారంతోపాటు తరచూ తీసుకోవాలని చెబుతున్నారు.



# ఖాళీ కడుపుతో వాల్నట్స్ తింటే కలిగే 5 అద్భుత ప్రయోజనాలు తెలుసా?

: రెగ్యులర్గా వాల్‌నట్స్ తినడం వల్ల మన శరీరానికి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందుతాయి. అంతే కాదు ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుణాల వల్ల ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ప్రయోజనాలు చూస్తారు.

**ప్రధానంగా ఇది మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.**

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించే వాల్నట్స్ తీసుకోవడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను ఇది పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ధమనులో రక్త ప్రవాహాన్ని మెరుగు చేస్తాయి.

దీంతో మీకు గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. రెగ్యులర్‌గా ఖాళీ కడుపున వాల్నట్స్ తీసుకోవడం వల్ల ఇందులో ఉన్న ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మీ పిల్లల మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రోజు తింటే అల్జీమార్ సమస్య వయస్సురీత్యా వచ్చే వృద్ధాప్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి.

ఇంకా వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవాళ్లు వాల్నట్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ శరీరానికి అందుతాయి. తద్వారా వీళ్ళు అతిగా తినకుండా ఉంటారు. ఇవి ఫ్యాట్ బర్న్ చేసే గుణం కలిగి ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి కూడా వాల్నట్స్ ఎంతో మంచిది.


ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. విటమిన్ ఇ ఉండటం వల్ల ఇది శరీరానికి మంచిది నిత్య యవ్వనంగా ఉండడానికి ఇది ప్రేరేపిస్తుంది. వాల్నట్స్ వృద్ధాప్య సమస్యలను ఆలస్యం చేస్తుంది. అంతే కాదు వాల్నట్స్ రోగ నిరోధక శక్తిని బలపరుస్తాయి.

ఇది జీర్ణ క్రియకు మెరుగు చేస్తుంది. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు కూడా తోడ్పడుతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు వాల్నట్స్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి హఠాత్తుగా పెరగకుండా ఉంటాయి ఫైబర్ కూడా ఉంటుంది.

# మీ ఊపిరితిత్తులను శుభ్రపరిచే 7 మార్గాలు గురించి మీకు తెలుసా?



: మన శరీరంలో ఊపిరితిత్తులు ఎంతో ముఖ్యం. ప్రతిరోజు మనం శ్వాస తీసుకోవడానికి ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటేనే శ్వాస ఆడుతుంది. అయితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడితే ఊపిరితిత్తుల సామర్థ్యం కోల్పోయారని అర్థం. అయితే నిత్యం ఊపిరితిత్తులను శుభ్రపరిచే కొన్ని చిట్కాలు ఉన్నాయి. వాటి వల్ల అది ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యంగా ఉండాలంటే మీరు ఎక్కువగా నీరు తీసుకోవడం ముఖ్యం. మీకు శ్లేష్మం ఎక్కువగా ఉంటే నీళ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల అది బయటికి పోతుంది. తద్వారా మీ శ్వాస ఊపిరితిత్తుల ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మాత్రమే కాదు తరచూ ఆవిరి పట్టుకోవడం అలవాటు చేసుకోండి. తద్వారా ఊపిరితిత్తుల శ్వాసనాళాలు పేరుకుపోయిన శ్లేష్మం బయటికి పోతుంది. తద్వారా శ్వాస ఆరోగ్యంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆడుతుంది. అప్పుడప్పుడు లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తులకు మంచిది. ఆక్సిజన్ లోపలికి పీల్చుకోవడం తర్వాత కాసేపు అలాగే ఉంచి మెల్లగా బయటకు వదలడం వంటి డీప్ శ్వాస పద్ధతులు పాటించాలి. ఇలా చేయడం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు ప్రతిరోజు హెర్బల్ టీ తీసుకోవడం వల్ల కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యంగా మారతాయి. శ్లేష్మం బయటకి వెళ్ళిపోతుంది. ఇది మాత్రమే కాదు కొన్ని ఏరోబిక్ వ్యామోలు చేయడం వల్ల కూడా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ప్రధానంగా నడక, ఈత, సైక్లింగ్ వంటివి చేస్తే ఇది ఊపిరితిత్తులు శ్వాసనాళాలు వ్యాకోచిస్తాయి. ఇవి మాత్రమే కాదు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పాలకూర, పసుపు, బెర్రీ జాతి పండ్లు తినాలి. తద్వారా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే వాయు కాలుష్యం కూడా ఉపిరితిత్తుల ప్రమాదానికి కారణం అవుతుంది. మీకు నిరంతరం దగ్గు వస్తే ఏ చిన్న పని చేసినా శ్వాస సరిగా ఆడకపోతే ఊపిరితిత్తులపై ఏదో ప్రభావం పడిందని అర్థం. ఛాతి బిగుతుగా అనిపించడం వంటివి కూడా ఊపిరితిత్తుల అనారోగ్యంగా ఉన్నాయని సంకేతం వెంటనే వైద్యులను సంప్రదించాలి.



# అద్దె ఇంట్లో ఉండే వారికి బెస్ట్...
# ఈ పోర్టబుల్ ఏసీ. ఎలాంటి టెన్షన్ ఉండదు




: వేసవి వచ్చేసింది. భానుడి భయం కరమైన తాపం జనాలను గడగడ లాడిస్తోంది. ఉక్కపోతతో తల దించు కోలేని పరిస్థితి. ఎవరెవరి తలప్రాణాలు వారు కాపాడు కోవడానికి ఫ్యాన్స్, కూలర్లు, ఏసీలకు ఆశ్రయం తీసు కుం టున్నారు. ఈ వేడి మరింత పెరిగే సూచనలతో ఇప్పటికే చాలామంది ముందస్తుగా ఏసీ కొను గోలుకు రెడీ అవుతున్నారు. అయితే సొంతిల్లు ఉన్న వారు ఎంచక్కా ఏసీ ఫిట్ చేసుకుంటారు. కానీ రెంట్‌కు ఉండేవారే ఈ విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంతమంది ఇంటి యజమానులు ఏసీలు బిగించడానికి అనుమతి ఇవ్వరు. అలాగే ఇల్లు మారాల్సి వస్తే ప్రతీసారి ఏసీని తీసుకెళ్లడం ఇబ్బందితో కూడుకున్న విషయం. అయితే ఇలాంటి వారి కోసమే మార్కెట్లోకి పోర్టబుల్ ఏసీలు అందుబాటులోకి వచ్చాయి. ఇంతకీ ఏంటీ పోర్టబుల్ ఏసీ.? వీటితో ఎలాంటి లాభాలు ఉం టాయి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. పోర్టబుల్ ఏసీ అనేది చిన్న, మొబైల్ ఏసీ. దీన్ని మీరు మీ గదిలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. దీన్ని అమర్చ డానికి గోడలకు రంధ్రాలు చేయాల్సి పనిలేదు. కేవలం కిటికీకి ఒక ఎగ్జాస్ట్ పైపు అమర్చితే చాలు. ఇది గదిలోని వేడి గాలిని బయటకు పంపుతుంది. గోడలు చెడిపోకుండా కిటికీకి ఎగ్జాస్ట్ పైప్ అమర్చడం ద్వారా చాలా ఈజీగా ఉపయోగించుకోవచ్చు. వీటికి చక్రాలు, హ్యాండిల్స్ ఉంటాయి కాబట్టి రూమ్ మార్చినా, అంతే సుల భంగా మరో గదిలోకి తేవచ్చు. చాలావరకు ఈ ఏసీలు స్వయంగా డీహ్యూమిడిఫై చేస్తాయి. టైమర్, రిమోట్ కంట్రోల్, మల్టిపుల్ మోడ్‌లు వంటి ఫీచర్లతో వస్తాయి. ఈ ఏసీ ఏర్పాటు చేయడానికి ఒక పవర్ సాకెట్, ఎగ్జాస్ట్ పైపు అమర్చేందుకు ఒక కిటికీ ఉంటే సరి పోతుంది. అద్దె ఇంట్లో నివసిస్తూ వేసవి వేడి నుంచి ఉపశమనం కోరుకునే వారు పోర్టబుల్ ఏసీ అనేది నిజం గా అద్భుతమైన ప్రత్యామ్నాయం. తక్కువ ఇన్‌స్టాలేషన్ ఇబ్బందులతో, తరచూ షిఫ్ట్ అయ్యే వారికి ఇది పర్ఫెక్ట్ సొ ల్యూషన్. మరెం దుకు ఆలస్యం ఈ పోర్టబుల్ ఏసీని కొనుగోలు చేయండి, సమ్మర్ హీట్‌ను తరిమికొట్టండి.


# ఈ ఫోన్స్ ఉంటే కెమెరా వద్దంతారంతే.. రూ.30 వేలల్లో ది బెస్ట్ ఫోన్స్ ఇవే..!

ఐక్యూ నియో 10ఆర్ స్మార్ట్ ఫోన్ లో అధిక సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఆకట్టుకుంటోంది. దీనిలో 6400 ఎంఏహెచ్ బ్యాటరీని 80 డబ్ల్యూ ఫాస్ట్ చార్జర్ తో వేగంగా చార్జింగ్ చేసుకోవచ్చు. ఫోన్ ను ఐదేళ్లు ఉపయోగించిన తర్వాత కూడా బ్యాటరీ 80 శాతానికి పైగా చార్జింగ్ నిలుపుకొంటుందని కంపెనీ తెలిపింది. దీనిలో 6.78 అంగుళాల అమోలెడ్ ప్యానల్, స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ ఏర్పాటు చేశారు. కెమెరా విషయానికి వస్తే 50 ఎంపీ సోనీ కెమెరా, 8 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్, 32 ఎంపీ సెల్ఫీ కెమెరా బాగున్నాయి. శక్తివంతమైన విజువల్స్, సున్నితమైన స్క్రోలింగ్ అందించడం వన్ ప్లస్ నార్డ్ 4 ప్రత్యేకత. 6.74 అంగుళాల ఫుల్ హెచ్ ప్లస్ అమోలెడ్ డిస్ ప్లే, స్నాప్ డ్రాగన్ 7 ప్లస్ జెన్ 3 చిప్ సెట్, ఆక్టా కోర్ సెటప్, 8 జీబీ ర్యామ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. దీనిలోని 5500 ఎంఏహెచ్ బ్యాటరీని సూపర్ వూక్ ఫాస్ట్ చార్జర్ తో వేగంగా చార్జింగ్ చేసుకోవచ్చు. కెమెరా విషయానికి వస్తే 50 ఎంపీ ప్రధాన సెన్సార్, 8 ఎంపీ సెకండరీ షూటర్, సెల్ఫీల కోసం 16 ఎంపీ ఫ్రంట్ కెమెరా బాగున్నాయి. ఒప్పో ఎఫ్ 29 ప్రో 5 జీ స్మార్ట్ ఫోన్ లో ఫొటోగ్రఫీ కోసం 50 ఎంపీ ప్రధాన కెమెరా అమర్చారు. దీనికి 2 ఎంపీ డెప్త్ కెమెరా మద్దతు ఇస్తుంది. ముందు భాగంలోని 16 ఎంపీ కెమెరాతో సెల్ఫీలు, వీడియోలు తీసుకోవచ్చు. 6.7 అంగుళాల ఫుల్ హెచ్ డీ ప్లస్ అమోలెడ్ స్క్రీన్, దుమ్ము నీటి నుంచి రక్షణకు ఐపీ 66, 68, 69 టెక్నాలజీ, మీడియా టెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ చిప్ సెట్ బాగున్నాయి. వేగవంతమైన పనితీరు కలిగిన స్మార్ట్ ఫోన్లలో పోకో ఎక్స్ 7 5జీ ఒకటి. దీనిలో 6.73 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. బయట ఉన్నప్పుడు కూడా దీనిలో విజువల్స్ చాలా స్పష్టంగా కనిపిస్తాయి. డిస్ ప్లేకి కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐతో రక్షణ కల్పించారు. గేమింగ్ ఆడుకునేవారికి సైతం చాలా బాగా ఉపయోగపడుతుంది. మీడియా టెక్ డైమెన్సిటీ 8400 అల్ట్రా చిప్ సెట్, 6550 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ బాగున్నాయి. 90 డబ్ల్యూ హైపర్ చార్జర్ తో కేవలం 47 నిమిషాల్లోనే ఫోన్ ను పూర్తిగా చార్జ్ చేసుకోవచ్చు. కెమెరా విషయానికి వస్తే ముందు భాగంలో 50 ఎంపీ సోనీ ప్రధాన సెన్సార్ అమర్చారు. దీనితో పాటు 8 ఎంపీ ఆల్ట్రా వైడ్ కెమెరా ఉంటుంది. ముందు భాగంలో 20 ఎంపీ సెల్ఫీ షూటర్ అమర్చారు. ఫొటోగ్రఫీ ప్రియులకు ఎంతో ఉపయోగపడే ఫోన్లలో రియల్ మీ పి 3 అల్ట్రా 5 జీ ముందు వరుసలో ఉంటుంది. దీనిలో 6.83 అంగుళాల 1.5 కె క్వాడ్ కర్వ్ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. మీడియా టెక్ డైమెన్సిటీ 8350 అల్ట్రా చిప్ సెట్ అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారంగా రియల్ మి యూఐ 6.0పై నడుస్తుంది. ఫొటోగ్రఫీ కోసం పీ3 అల్ట్రా 5 జీ డ్యూయల్ కెమెరా సిస్టమ్ ప్రత్యేక ఆకర్షణ. 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రావైడ్ లెన్స్, సెల్ఫీలు వీడియో కాల్స్ కోసం 16 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఏర్పాటు చేశారు. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో చార్జింగ్ సమస్య ఉండదు.







# ఈ చిన్న తప్పు చేసినా
# మీ సిబిల్ స్కోర్ పూర్తిగా పడిపోతుంది..!




: సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్క వ్యక్తి జీవితం పై ప్రభావం చూపుతుంది. అయితే మీరు చేసే కొన్ని తప్పుల వల్ల మీ సిబిల్ స్కోర్ పూర్తిగా పాడిపోయి అవకాశం ఉంది. దీంతో భవిష్యత్తులో మీరు ఏ లోన్ పొందలేక కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే కొన్ని మీరు ఈ చిన్న తప్పులు చేయకుండా ఉంటే సిబిల్ స్కోర్ పై ఎలాంటి ప్రభావం పడదు.. అవి ఏంటో తెలుసుకుందాం. సిబిల్ స్కోర్ అనేది 3 డిజిట్స్ నంబర్ ఉంటుంది. ఇది 300 నుంచి 900 పాయింట్ల మధ్యలో ఉంటుంది. మీరు లోన్ కి అర్హత సాధిస్తారా? లేదా ? అనేది ఈ డిజిట్స్ తెలుపుతాయి. ఈ క్రెడిట్ స్కోర్ అనేది మీరు చెల్లింపు చేసే లోన్స్ క్రెడిట్ కార్డ్ బిల్స్ పై ఆధారపడి ఉంటుంది. సమయానికి బిల్లు చెల్లింపులు చేస్తే సిబిల్ స్కోర్ ఎప్పుడు మెరుగ్గానే ఉంటుంది. ఒకవేళ మీ ఈఎంఐ మిస్ అయినా మీ సిబిల్ స్కోర్ పూర్తిగా పడిపోతుంది. భవిష్యత్తులో మీరు ఎలాంటి రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో మీకు ఏ బ్యాంకు రుణాలు కూడా అందించదు. ఎందుకంటే ఏ బ్యాంకులైనా మీరు ఇక చెల్లింపు చేయలేరేమో అనే భయంతో మీకు రుణాలు అందించవు. మీకు ఒకవేళ ఒక పెద్ద లోన్ ఉంటే అది కూడా మీ సిబిల్ స్కోర్ పై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే మీరు పెద్ద మొత్తంలో అప్పు తీసుకున్నారు.. ఇంకా చెల్లింపు చేయలేదు అని చూయిస్తుంది. ఈ నేపథ్యంలో ఇది కూడా సిబిల్ స్కోర్ పై ప్రభావం పడుతుంది. మీరు లోన్ కి అర్హత కాదు అని చూపిస్తుంది. ఈ నేపథ్యంలో మీ సిబిల్ స్కోర్ కూడా పడిపోతుంది. ఇది మాత్రమే కాదు మళ్ళీ మళ్ళీ లోన్స్ కి అప్లై చేయడం వల్ల కూడా సిబిల్ స్కోర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది . కొంతమంది రెండు మూడు బ్యాంకుల్లో లోన్స్ కి అప్లై చేసి ఎక్కడ వడ్డీ తక్కువ వస్తే అక్కడ తీసుకుంటారు. ఇలా అప్లై చేసిన కూడా సిబిల్ స్కోర్ పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎంక్వయిరీ చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పడిపోతుంది. ఎందుకంటే దీని హార్డ్ ఎంక్వయిరీ అంటారు. మీరు ఆన్‌లైన్ లో మీ సిబిల్ స్కోర్ చెక్ చేసుకుంటే అది సాఫ్ట్ ఎంక్వైరీ అవుతుంది. ఇక క్రెడిట్ కార్డు పై తరచుగా కొనుగోలు చేసిన కానీ పడిపోతుంది. మీ క్రెడిట్ కార్డు బిల్ కి 30% కి మించి ఏ వస్తువులు కొనుగోలు చేయకూడదు. ఇది సిబిల్ పై ప్రభావం చూపుతుంది. అంతేకాదు క్రెడిట్ కార్డు కి తరచూ అప్లై చేయడం వల్ల కూడా సిబిల్ పై ప్రభావం చూపుతుంది. మీరు క్రెడిట్ కార్డ్ పై లోన్స్ కి రుణాలకు ఆ దరఖాస్తు చేసుకున్నప్పుడు ఇది హార్డ్ ఎంక్వయిరీ అవుతుంది. కాబట్టి ఇది కూడా మీ సిబిల్ ని పడిపోయేలా చేస్తుంది. కానీ ఇది తాత్కాలికం మాత్రమే కొంతమంది క్రెడిట్ కార్డును క్లోజ్ చేసేస్తారు. ఇది కూడా సిబిల్ పై ప్రభావం చూపుతుంది. క్రెడిట్ స్కోర్ పడిపోతుంది. మీ సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉండాలంటే సమయానికి ముందే చెల్లింపు చేయాలి.

# చై న్యూ లుక్ ఫిషర్‌మేన్ ఏంటి ఇలా మారాడు



ఇంతకుముందు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పరాజ్ గా కనిపించాక, తన పాత్రతో పని పూర్తయ్యాక కొత్త ఫోటోషూట్ లో ట్రెండీ లుక్ లో కనిపించాడు. తనలోని స్టైలిష్ స్టార్ ని మళ్లీ ఎలివేట్ చేసాడు. మొన్ననే కదా ఫిషర్‌మేన్ లా మాసీగా కనిపించాడు నాగచైతన్య.-తండేల్- సినిమాలో ఎంతో నేచురల్ గా మత్స్యకార కుటుంబంలోంచి వచ్చిన యువకుడిగా అద్భుతంగా అభినయించాడు. ఇప్పుడు ఇంతలోనే ఇలా మారాడేమిటి? దేనికోసం ఈ మార్పు? అంటే.. కచ్ఛితంగా ఇది తనలోని వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకే. నిజానికి నాగచైతన్య క్లాస్ అప్పీల్ ఉన్న హీరో. అందువల్ల అతడు మాస్ లుక్ కి మారడానికి చాలా శ్రమించాడు. కానీ ట్రెంచ్ కోట్ లు, సెట్ పీస్ లు ధరించి మగువల గుండెల్లో మన్మథ బాణాలు గుచ్చే కుర్రాడిగా మారడానికి అతడు అంతగా శ్రమించనవసరం లేదు. ఏది ఏమైనా, ఇప్పుడు చై ఇస్మార్ట్ లుక్ లోకి మారాడు. టాలీవుడ్ లో స్టైలిష్ లుక్ ఉన్నక అరుదైన హీరోల్లో చైతూ ఒకడు అని ఈ కొత్త ఫోటోషూట్ నిరూపించింది. స్టైల్.. సింప్లిసిటీ.. వైవిధ్యం ఈ మూడూ అతడి ఫ్యాషన్ సెన్స్ లో కనిపిస్తున్నాయి. ప్రస్తుత యూత్ చాలా ట్రెండీ లుక్ లో కనిపిస్తున్నారు. వారందరినీ మెప్పించాలంటే, చైతూలోని వెర్సటైలిటీని ఫోటోషూట్లతోనే ఆవిష్కరించాలి. ఇప్పుడు అతడు మాస్ పాత్రలే కాదు.. క్లాస్ పాత్రలతోను దూసుకు రాగలడని మేకర్స్ కి పూర్తి క్లారిటీ వచ్చేసింది. ఇంతకుముందు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పరాజ్ గా కనిపించాక, తన పాత్రతో పని పూర్తయ్యాక కొత్త ఫోటోషూట్ లో ట్రెండీ లుక్ లో కనిపించాడు. తనలోని స్టైలిష్ స్టార్ ని మళ్లీ ఎలివేట్ చేసాడు. అదే తీరుగా ఇప్పుడు తండేల్ రాజు పాత్ర నుంచి బయటకు వచ్చి ఇలా కొత్తగా కనిపించేందుకు నాగచైతన్య ప్రయత్నించడం ఆకర్షిస్తోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే చైతూ ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో తన 24వ చిత్రంలో నటిస్తున్నాడు.




# బికినీలో పాలక్ చిల్లింగ్ మోడ్




బుల్లితెర నటి శ్వేతా తివారీ కుమార్తె పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. ఈ భామ నిరంతర ఫోటోషూట్లు యువతరంలో వేడెక్కిస్తున్నాయి.బుల్లితెర నటి శ్వేతా తివారీ కుమార్తె పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. ఈ భామ నిరంతర ఫోటోషూట్లు యువతరంలో వేడెక్కిస్తున్నాయి. పాలక్ ప్రస్తుతం ఆదిపురుష్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ తో డేటింగ్ చేస్తోందంటూ ప్రచారం సాగుతోంది. పాలక్- ఇబ్రహీం జంట ఔటింగులు జంట షికార్లకు సంబంధించిన పోటోలు వీడియోలు గతంలో వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే, పాలక్ తివారీ ప్రస్తుతం తన మామ్ శ్వేతా తివారీతో కలిసి విహారయాత్రను ఆస్వాధిస్తోంది. ఈ విహార యాత్రలో తల్లీకూతుళ్ల బికినీ లుక్స్ ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. అందమైన మామ్- డాటర్ జోడీ బికినీలలో ఫోటోలను షేర్ చేసిన తర్వాత నెటిజనులు పిచ్చెక్కిపోతున్నారు. ఈ ఫోటోలలో శ్వేతా తివారీ బ్లాక్ అండ్ వైట్ పోల్కా డాట్ బికినీలో కనిపించగా, పాలక్ తివారీ రెడ్ అండ్ వైట్ బికినీలో కనిపించారు. ప్రస్తుతం ఇవి వైరల్ గా షేర్ అవుతున్నాయి. అందాల మామ్ అండ్





డాటర్ బోల్డ్ లుక్స్ అభిమానులను ఆశ్చర్యపరిచాయి. నెటిజనులు వీటిపై రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఈ ఫోటోలను షేర్ చేసిన పాలక్ తన పోస్ట్‌లోని వ్యాఖ్యల విభాగాన్ని నిలిపివేసింది. కాబట్టి యూత్ ప్రస్తుతం పాలక్ తల్లి శ్వేతా తివారీ వ్యాఖ్యల విభాగంలో మామ్ అందచందాలపై వ్యాఖ్యానిస్తున్నారు. సల్మాన్ -కిసీ కా భాయ్ కిసీ కి జాన్- చిత్రంతో తెరంగేట్రం చేసిన పాలక్ తివారీ కెరీర్ పరంగా ఆశించిన దూకుడును చూపించలేదు. దాదాపు రెండేళ్ల తర్వాత పాలక్ నటించిన హారర్ కామెడీ -ది భూత్నీ- విడుదలైంది. తదుపరి స్టార్ కిడ్స్ సరసన నటించేందుకు అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వరస చిత్రాలతో కెరీర్ పరంగా బిజీగా ఉన్న పాలక్ టాలీవుడ్ అగ్ర నిర్మాతలకు ఫీలర్స్ వదులుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ‘తమ్ముడు’తో రెండు గంటల యాక్టింగ్..!






నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ‘తమ్ముడు’ సినిమా విడుదలకు ముస్తాభయింది. నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ‘తమ్ముడు’ సినిమా విడుదలకు ముస్తాభయింది. కొన్ని కారణాల వల్ల నెలల తరబడి ఆలస్యం అవుతూ వచ్చిన ఈ సినిమాను ఎట్టకేలకు జులై 4న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి మంచి స్పందన దక్కింది. వేణు శ్రీరామ్ గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. వకీల్ సాబ్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని దర్శకుడు వేణు శ్రీరామ్ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఈ మధ్య కాలంలో వేణు శ్రీరామ్ చేసిన హడావిడి నేపథ్యంలో సినిమాకు మంచి పబ్లిసిటీ కూడా దక్కింది అనే విషయం తెల్సిందే. ఈ సినిమాతో సీనియర్ హీరోయిన్ లయ రీ ఎంట్రీకి సిద్ధం అయింది. హీరోయిన్‌గా ఎన్నో సినిమాల్లో నటించిన లయ పెళ్లి చేసుకుని పూర్తిగా అమెరికా షిఫ్ట్ అయింది. కుటుంబ బాధ్యతలు, పిల్లలు ఇతర కారణాల వల్ల సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన లయ ఎట్టకేలకు రీ ఎంట్రీకి సిద్ధం అయింది. ఆమె ఈ సినిమాలో నితిన్‌కి అక్క పాత్రలో కనిపించబోతుంది. తమ్ముడు అనే టైటిల్‌తోనే ఈ సినిమాలో లయ పాత్ర ఎంత పవర్ ఫుల్‌గా, ప్రాధాన్యతను కలిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. తమ్ముడు సినిమాలో కన్నడ ముద్దుగుమ్మ సప్తమి గౌడ నటించింది. కాంతార సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్న ఈమె తమ్ముడు సినిమాలో నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. కాంతార సినిమా తర్వాత తెలుగు నుంచి ఈమెకు చాలా ఆఫర్లు వచ్చాయట. కొన్ని కారణాల వల్ల వాటిని సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన సప్తమి ఎట్టకేలకు ఈ సినిమాలో నటించింది. ఈ సినిమాలో సప్తమి పాత్ర ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని ట్రైలర్‌ను చూస్తే అర్థం అవుతుంది. ఆమె పాత్ర, లుక్ చాలా విభిన్నంగా ఉన్నాయి. అయితే ఈ సినిమాలో హీరో నితిన్‌తో తన కాంబో సీన్స్ చాలా తక్కువగా ఉంటాయని ఒకటి రెండు సీన్స్‌కే పరిమితం కానున్నట్లు చెప్పుకొచ్చింది. నితిన్‌తో కలిసి ఈ సినిమా కోసం కేవలం రెండు గంటలు మాత్రమే షూటింగ్‌లో పాల్గొన్నట్లు సప్తమి తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. హీరోతో హీరోయిన్ కేవలం రెండు గంటల షూటింగ్ ఏంటా అని అంతా షాక్ అవుతున్నారు. ఆమె మాటలను బట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా కాకుండా సప్తమి ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. నితిన్‌తో పాటలు, లవ్ ట్రాక్ ఉండదని తేలిపోయింది. ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటించింది. ఆమెతో నితిన్ లవ్ ట్రాక్ ఉంటుందేమో చూడాలి. మొత్తానికి ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉండటంతో పాటు కీలక పాత్రలో లయ నటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. సినిమా సమయం ఎక్కువ కావడంతో పాటు, కొన్ని కారణాల వల్ల బడ్జెట్ చాలా ఎక్కువ అయిందట. దాంతో హీరో, దర్శకుడు పారితోషికం త్యాగం చేశారని, విడుదలైన తర్వాత వారు తమ పారితోషికం తీసుకునేందుకు ఒప్పుకున్నారని తెలుస్తోంది. సినిమాపై నమ్మకంతో వారిద్దరూ పారితోషికంను సైతం త్యాగం చేసి మరీ సినిమా కోసం కష్టపడ్డారు. మరో ఆరు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమ్ముడు మెప్పిస్తాడా... సప్తమి గౌడకు టాలీవుడ్‌లో హిట్‌తో ఎంట్రీ దక్కేనా అనేది చూడాలి.

# చీరకట్టులో అందాల చి.ల.సౌ





నటిగా ప్రశంసలు అందుకుంది. విభిన్నమైన కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన ముద్రవేసింది. అందం, అభినయంతో కుర్రకారు హృదయాలను దోచేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఇప్పుడు ఈ అమ్మడు సరైన బ్రెక్ కోసం వెయిట్ చేస్తుంది. తాజాగా చీరకట్టులో గ్లామర్ ఫోజులతో కుర్రాళ్లకు కునుకు లేకుండా చేస్తుంది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కొత్త హీరోయిన్స్ సత్తా చాటుతున్నారు. ఫస్ట్ మూవీతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. తక్కువ సమయంలోనే సినీరంగంలోకి తమదైన ముద్ర వేస్తున్నారు. కానీ కొందరు మాత్రం వరుసగా లు చేస్తున్నప్పటికీ సక్సెస్ కాలేకపోతున్నారు. అందులో ఈ ముద్దుగుమ్మ ఒకరు. అందంలో అప్సరస ఆమె.. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ల్లో నటిస్తుంది. కానీ ఈ ముద్దుగుమ్మకు ఇప్పటికీ సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు తెలుగులో ఎనిమిది ల్లో నటించింది. కానీ అందులో రెండు మాత్రమే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. ఇంతకీ ఈ వయ్యారి ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ రుహానీ శర్మ. కెరీర్ ప్రారంభంలోనే చిలసౌ వంటి విభిన్న కంటెంట్ తో జనాలకు దగ్గరయ్యింది. ఇందులో పద్ధతిగా ఢీగ్లామర్ లుక్ లో కనిపించి నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఈ అంతగా హిట్ కాకపోవడంతో రుహానీ అంతగా క్రేజ్ రాలేదు. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు అందుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో అడపాదడపా చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. చిలసౌ తర్వాత డర్టీ హరి, నూటొక్క జిల్లాల అందగాడు, హార్ , సైంధవ్ వంటి చిత్రాల్లో నటించింది. అయితే ఈ లు బాక్సాఫీస్ వద్ద అంతగా మెప్పించలేదు. దీంతో రుహానీకి సైతం అంతగా పాపులారిటీ రాలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. తాజాగా చీరకట్టులో మరింత గ్లామర్ ఫోజులతో ఫోటోస్ షేర్ చేసింది. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది.

# నిర్లక్ష్యం-అణిచివేతపై నాని పోరాటం!



నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే -హిట్-3-తో మరో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. దీంతో రెట్టించిన ఉత్సాహతో కొత్త సినిమా షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే -దసరా- తర్వాత మరోసారి శ్రీకాంత్ ఓదెలతో మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో -ది ప్యారడైజ్- ప్రారంభమవ్వడం, కొంత షూటింగ్ చేయడం తెలిసిందే.-హిట్ 3- సెట్స్ లో ఉండటంతో తాత్కాలికంగా బ్రేక్ వేశారు. రిలీజ్ అనంతరం మళ్లీ యధావిధిగా షూటిం గ్ పున ప్రారంభమైంది. తాజాగా ఇటీవలే మరో కొత్త షెడ్యూల్ మొదలైంది. ప్రస్తుతం ఓ భారీ సెట్ లో షూటింగ్ చేస్తున్నారు. ఇదే సెట్ లో 40 రోజుల పాటు షూటింగ్ జరుగుతుంది. గత వారం జరిగిన షెడ్యూల్ లో హీరో బాల్యానికి సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబం ధించిన స్టోరీ లైన్ లీకైంది. ఇప్పటికే ఇది భారీ మాస్ చిత్రమని తెలిసింది. దసరా ని మించిన మాస్ కంటెంట్ గా వైరల్ అయింది. కానీ పాయింట్ ఏంటి? అన్నది రివీల్ కాలేదు. తాజాగా విషయం లీకైంది. సమాజంలో నిర్లక్ష్యానికి- అణిచి వేత కు గురైన ఓ తెగ కథ ఇది. ఇందులో నాని తన తెగ కోసం పోరాడే యోదుడి పాత్ర పోషిస్తున్నాడు. భిన్న మైన పాత్రలో నాని కనిపిచంనున్నాడు. గతంలో మునుపెన్నడు నాని పోషించిన రోల్ ఇది. -దసరా-ఓ జానర్ కథ అయితే ప్యారడైజ్ అందుకు భిన్నంగా మరింత శక్తివంతమైన కథగా తెలుస్తుంది. ఈ చిత్రాన్ని స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో కూడా రిలీజ్ చేస్తున్నారు. అంటే అక్కడ నేపథ్యానికి కూడా కనెక్ట్ అయ్యే అవకాశం ఉండటంతోనే ఈ ఛాన్స్ తీసుకుంటున్నారు. యూనివర్శల్ కాన్సెప్ట్ కావడంతో నిర్మా తలు ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళ్తున్నారు. పాన్ ఇండియాలో భారీ ఎత్తున వచ్చే ఏడాది మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మొన్న రామ.. నిన్న కర్ణ.. నేడు రుద్ర



దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెట్టింట తెగ సందడి చేసున్నారు ప్రభాస్ అభిమానులు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. అయితే జూన్ నెలతో డార్లింగ్ కు స్పెషల్ బాండ్ ఉన్నట్టు క్లియర్ గా కనిపిస్తుంది. ఆ మంత్ లో మూడేళ్లుగా తన సినిమాలతో థియేటర్ లో సందడి చేస్తున్నారు ప్రభాస్. 2023లో ఆది పురుష్ తో, 2024లో కల్కి 2898 ఏడీతో, 2025లో కన్నప్పతోవచ్చారు. అక్కడ ఇంకో విషయమేమిటంటే.. మూడు సినిమాలు కూడా మైథలాజికల్ జోనర్ లో వచ్చినవే. ప్రభాస్ పోషించిన రోల్స్.. పురాణ నేపథ్యంతో ఉండటం విశేషం. ఆదిపురుష్ రాముడిగా కనిపించిన ప్రభాస్.. కల్కి 2898 ఏడీలో కర్ణుడిగా సందడి చేశారు. ఇప్పుడు కన్నప్పలో రుద్ర క్యారెక్టర్ లో మెప్పించారు. క్యామియో రోల్ పోషించినా అదరగొట్టారు. దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెట్టింట తెగ సందడి చేసున్నారు ప్రభాస్ అభిమానులు. మూడు రోల్స్ కు సంబంధించిన లుక్స్ ను వైరల్ చేస్తున్నారు. అయితే మూడు చిత్రాల్లో ఆది పురుష్ డిజాస్టర్ గా మారినా.. కల్కి 2898 ఏడీతో పాటు కన్నప్ప చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. కాగా ఆ సినిమాల విషయానికొస్తే.. ప్రభాస్ రాముడి రోల్ లో తెరకెక్కిన ఆదిపురుష్ కు బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వం వహించారు. సీతగా కృతి సనన్, రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ నటించిన ఆ సినిమా 2023 జూన్ 16వ తేదీన రిలీజైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన మూవీ.. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారింది. ట్రోల్స్ కూడా ఎదుర్కొంది. ఆ తర్వాత గత ఏడాది జూన్ 27వ తేదీన కల్కి 2898 ఏడీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ తదితర ముఖ్య పాత్రలు పోషించారు. క్లైమాక్స్ లో కర్ణుడిగా ప్రభాస్ కనిపించి ఆకట్టుకున్నారు. సీక్వెల్ లో ఆయన రోల్ కీలకంగా ఉండనుందని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఇప్పుడు తాజాగా కన్నప్పలో రుద్ర క్యారెక్టర్ లో ప్రభాస్ ఆద్యంతం మెప్పించారు. భక్త కన్నప్ప చరిత్ర ఆధారంగా రూపొందిన ఆ సినిమాకు మెయిన్ పాజిటివ్ ఎలిమెంట్ గా నిలిచారు. ఆయన తప్ప ఎవరూ ఆ రోల్ కు సెట్ అవ్వరనేలా నటించారు. శుక్రవారం రిలీజ్ అయిన కన్నప్ప.. అన్ని సెంటర్స్ లో దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది.